ప్రజాశక్తి
బుధవారం 1 మే 2024
8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

మోసకారి పార్టీలను ఓడించండి

◆ చట్టసభల్లో ప్రజాగళం వినిపించేవారిని గెలిపించండి ◆ సిపిఎం, సిపిఐ అభ్యర్థుల ప్రచారంలో నాయకులు

తుంగ్లంలో ప్రచారం నిర్వహిస్తున్న సిపిఎం గాజువాక ఎమ్మెల్యే అభ్యర్థి జగ్గునాయుడు

ఇండియా ఫోరం బలపరిచిన సిపిఎం గాజువాక ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.జగ్గునాయుడు, సిపిఐ విశాఖ పశ్చిమ అభ్యర్థి అత్తిలి విమల ప్రచారంలో దూసుకుపోతున్నారు. ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబించిన పార్టీలను ఈ ఎన్నికల్లో ఓడించాలని వారు పిలుపునిచ్చారు. చట్టసభల్లో ప్రజాగళం వినిపించేందుకు తమకు అవకాశం ఇవ్వాలని కోరారు.

ప్రజాశక్తి - గాజువాక : సిపిఎం గాజువాక ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.జగ్గునాయుడు మంగళవారం తుంగ్లం, కాపు తుంగ్లం, రెడ్డి తుంగ్లం, చుక్కవానిపాలెం ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఓటర్లను కలుస్తూ తనను గెలిపించాలని కోరారు. ఎన్నో పోరాటాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను బిజెపి ప్రభుత్వం రద్దు చేయడానికి పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెడితే దానికి టిడిపి, వైసిపి మద్దతు తెలిపాయన్నారు. కార్మిక వ్యతిరేకమైన ఆ రెండు పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు. విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ రక్షణ కోసం, ఆస్తి, చెత్త పన్ను రద్దు కోసం తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ గాజువాక జోన్ కార్యదర్శి ఎం.రాంబాబు, లోకేష్, డి.శ్రీనివాసరావు, పి.నర్సింగరావు పాల్గొన్నారు.

మాధవధార, విశాఖ కలెక్టరేట్ : 2014 నుంచి ఐదేళ్లపాటు బిజెపితో కలిసి అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రాన్ని ఎటువంటి అభివృద్ధి చేయలేని మిగతా 2లో..

కంచరపాలెం సభలో మాట్లాడుతున్న ఓబులేసు, చిత్రంలో సిపిఐ పశ్చిమ అభ్యర్థి విమల

సకాలంలో అందరికీ పింఛన్లు

◆ నేటి నుంచి పంపిణీకి అన్ని ఏర్పాట్లూ చేశాం
◆ డిబిటి ద్వారా అందని వారికి 3న నేరుగా ఇస్తాం
◆ విశాఖ కలెక్టర్ మల్లికార్జున

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ఎన్నికల ప్రవర్తనా నియమావళికి లోబడి ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం విశాఖపట్నం జిల్లాలో లబ్ధిదారులందరికీ సకాలంలో సామాజిక భద్రతా పింఛన్లు పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాట్లూ చేశామని కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున తెలిపారు. పింఛన్ కోసం లబ్ధిదారులు ఎవ్వరూ సచివాలయాలకు రానవసరం లేదని మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 1 బుధవారం నుంచి 5వ తేదీ వరకూ పంపిణీ ఉంటుందన్నారు. వికలాంగులు, తీవ్ర అనారోగ్యంతో ఉన్నవారు, మంచానికే పరిమితమైనవారు, చక్రాల కుర్చీకి పరిమితమైనవారు, యుద్ధవీరుల వితంతువులకు వారి ఇంటి వద్దనే నగదు రూపంలో పంపిణీ చేయనున్నట్టు తెలిపారు. మిగిలిన వారందరికీ డిబిటి (డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్) పద్ధతిలో వారి వారి బ్యాంకు ఖాతాల్లో పింఛన్ మొత్తం జమచేయనున్నామని వెల్లడించారు. పింఛన్ కోసం ఎవరూ గ్రామ, వార్డు సచివాలయాలకు వెళ్లనవసరం లేదని స్పష్టం చేశారు. పెన్షన్ మొత్తం జమ చేయబడిన విషయము వారి ఆధార్‌కు అనుసంధానమైన మొబైల్ నెంబరుకు మెసేజ్ రూపంలో తెలియజేయబడుతుందని తెలిపారు. జిల్లాలో ఉన్న మొత్తం పెన్షన్‌దారులు లక్షా 64 వేలా 899 మందికిగాను రూ.49,77,74,500 పంపిణీ చేయవలసి ఉండగా డిబిటి పద్ధతి ద్వారా లక్షా 22 వేలా 278 మంది పెన్షన్‌దారులకు రూ.36,68,40,000 వారి వారి బ్యాంకు ఖాతాలకు నేరుగా బుధవారం జమ అవుతాయని పేర్కొన్నారు. మిగిలిన 42 వేలా 621 మంది పెన్షన్‌దారులకు రూ.13,09,34,500ను వారి వారి ఇంటివద్దనే ప్రభుత్వ యంత్రాంగం ద్వారా పంపిణీ చేయనున్నట్టు తెలిపారు. అదే విధంగా డిబిటి పద్ధతి ద్వారా ఏ లబ్ధిదారునికైనా ఈ నెల 2వ తేదీ సాయంత్రంలోపు పెన్షన్ మొత్తం వారి ఖాతాలకు జమ కానిచో అటువంటి వారికి మే 3న వారి పెన్షన్‌ను నగదు రూపంలో వారి ఇంటివద్దనే పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు.

నేడు పాయకరావుపేటకు సిఎం జగన్

▶ వార్త 8లో..

కోరం లేక జెడ్‌పి సర్వసభ్య సమావేశం వాయిదా

▶ వార్త 2లో..

రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు

▶ వార్త 2లో..

సమాజాన్ని చైతన్యపరిచిన మహోజ్వాల శ్రీశ్రీ

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : సమాజాన్ని చైతన్యపరిచిన మహోజ్వాల శ్రీశ్రీ అని పలువురు వక్తలు కొనియాడారు. ఆంధ్ర విశ్వవిద్యాలయ తెలుగు విభాగం ఆధ్వర్యంలో మహాకవి శ్రీశ్రీ 114వ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. తెలుగు శాఖాధిపతి ఆచార్య జర్రా అప్పారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా శ్రీశ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం జరిగిన సభలో ఆచార్య జర్రా అప్పారావు మాట్లాడుతూ ఆధునిక సమాజాన్ని శ్రీశ్రీ చైతన్యపరిచారన్నారు. ఆయన కవిత్వం భావోద్వేగంతో కూడి మట్టి మనుషుల జీవనాన్ని దర్శింపజేయగల శక్తిని కలిగి ఉందన్నారు. మంత్రతంత్రాలతో సమాజం నడవదని, శ్రమైకజీవన సౌందర్యంతోనే సాధ్యమౌతుందని తన కవితలో నిరూపించిన దార్శనికుడన్నారు. మహా ప్రస్థానం, మరో ప్రస్థానం వంటి కావ్యాలలో గేయాలు ఎంతో మందిని కదిలించి కవిత్వం వైపు నడిపించి చాలా మందిని కవులుగా నిలబెట్టాయన్నారు. శ్రీశ్రీ మిగతా 2లో..

శ్రీశ్రీ చిత్రపటం వద్ద నివాళ్లర్పిస్తున్న ఆచార్యులు, విద్యార్థులు

ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు
మానవాళి మార్గదర్శి
కా॥ పుచ్చలపల్లి సుందరయ్య జయంతి శుభాకాంక్షలు

ప్రపంచ కార్మికులకు, కర్షకులకు, మిత్రులకు
శ్రామికులకు, ప్రపంచ కార్మికదినోత్సవ శుభాకాంక్షలతో
మరియు
పుచ్చలపల్లి సుందరయ్య జయంతి శుభాకాంక్షలు
ప్రజాశక్తి అభిమాని, చోడవరం, అనకాపల్లి జిల్లా.

మొదటి పేజీ తరువాయి..

మోసకారి పార్టీలను ఓడించండి

చంద్రబాబు మరోసారి జనసేన, బిజెపితో కలిసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తానని చెప్పడం ప్రజలను మోసగించడమే అవుతుందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జి.ఓబులేసు అన్నారు. విశాఖ పశ్చిమ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న సిపిఐ అభ్యర్థి అత్తిలి విమల విజయాన్ని కాంక్షిస్తూ మంగళవారం సాయంత్రం కంచరపాలెం మెట్టు వద్ద బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు స్వార్థపూరిత ప్రయోజనాలను ఎండగట్టారు. ఆయన ముఖ్యమంత్రిగా ఉండగా ఇవ్వలేని ప్రత్యేక హోదా, ప్రాజెక్టుల నిర్మాణాలకు నిధులు ఇప్పుడు కేంద్రం ఎలా ఇస్తుందని ప్రశ్నించారు. జగన్ వినాశకర విధానాలను వివరించారు. జగన్, చంద్రబాబు ఇద్దరూ అరాచకమైన వాదనలు చేస్తూ రాష్ట్ర ప్రజానీకాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. సిపిఎం మాజీ కార్పొరేటర్ బొట్టా ఈశ్వరమ్మ మాట్లాడుతూ త్యాగాలతో ఏర్పడ్డ వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటుపరం చేస్తామని మోడీ చెప్పడం దుర్మార్గమన్నారు. ఆయనకు వైసిపి, టిడిపి, జనసేనలు తొత్తులుగా మారాయని విమర్శించారు. సభలో పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి.సత్యనారాయణమూర్తి, రాష్ట్ర సమితి సభ్యులు సిహెచ్.రాఘవేంద్రరావు, పశ్చిమ అభ్యర్థి విమల, సిపిఎం నాయకులు పి.రామారావు, తెలుగు రమణ, పంచదార్ల వెంకట్రావు, సోమేశ్వరరావు, ఈశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

శ్రీశ్రీ చిత్రపటాన్ని బహూకరిస్తున్న దిలీప్‌కుమార్

సమాజాన్ని చైతన్యపరిచిన మహోజ్వాల శ్రీశ్రీ

కార్మికులు, కర్షకుల పక్షాన నిలబడి సమాజాభ్యుదయానికి కవిత్వాన్ని ఆయుధంగా మలుచుకున్నారన్నారు. పెట్టుబడిదారి వ్యవస్థ, బూర్జువా సమాజాన్ని కూకటివేళ్ళతో కదిలించి వేసి శ్రామిక సమాజం వెల్లివిరియాలని పిలుపునిచ్చారన్నారు. శ్రీశ్రీ అంతర్జాతీయ కవియని, నిత్య చైతన్యశీలియని సమాజానికి కనువిప్పు కలిగించిన మహా శక్తియని కొనియాడారు. సభానంతరం బైలపూడి అమర్‌నాథ్, ,కాళ్ళ సత్య, పూర్ణ, నాగదీపిక, అంజలి, దిలీప్ కుమార్ తదితర విద్యార్థులు కవితాగానం చేశారు. విజేతలైన ఎస్.దిలీప్ కుమార్, అంజలికి బహుమతులు అందజేశారు. ద్వితీయ సంవత్సర స్నాతకోత్తర విద్యార్థి సిరిశెట్టి దిలీప్ కుమార్ శ్రీశ్రీ చిత్రపటాన్ని తెలుగు విభాగానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఆచార్యులు వెలమల సిమ్మన్న, డాక్టర్ అయ్యగారి సీతారత్నం, డాక్టర్ అన్నంశెట్టి ఈశ్వరమ్మ, డాక్టర్ బూసి వెంకటస్వామి, డాక్టర్ కట్టెపోగు రత్నశేఖర్, పెంద్యాల లావణ్య, ఆతుకూరి వెంకటేశ్వర్లు, సింహాచల ఆలయ కమిటీ సభ్యులు జి.శ్రీనుబాబు పాల్గొన్నారు.

కోరం లేక జెడ్‌పి సర్వసభ్య సమావేశం వాయిదా

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : కోరం లేని కారణంగా మంగళవారం తలపెట్టిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం వాయిదా పడింది. ఎన్నికల ప్రవర్తనా నియమావళికి లోబడి తాము ముందుకు సాగినట్టు జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి ఎం.పోలినాయుడు తెలిపారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : జిల్లాలో రోడ్డు ప్రమాద మరణాలు సంభవించకుండా పటిష్టమైన రవాణా భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ అసెంబ్లీ హాల్‌లో జిల్లా రోడ్డు భద్రతా సమావేశం నిర్వహించారు. దీనికి అధ్యక్షత వహించిన ఆయన మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అందుకు సంబంధించి రవాణా, జివిఎంసి, పోలీస్, ఎన్‌హెచ్‌ఎఐ, ఆర్ అండ్ బి, తదితర శాఖల అధికారులకు పలు సూచనలు చేశారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన సంయుక్త తనిఖీల నివేదికల ప్రకారం ఎండాడ నుంచి ఎయిర్ పోర్టు వరకు జాతీయ రహదారిపై, తెలుగుతల్లి ఫ్లైఓవర్‌పై, గాజువాక నుంచి కణితి రోడ్డులో గుర్తించిన లోపాలకు సంబంధించిన పనులను రహదారి భద్రత దృష్ట్యా వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. జూ పార్క్, విశాఖ వేలి స్కూలు మలుపు వద్ద వేగాన్ని తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని జివిఎంసి, విఎంఆర్‌డిఎ అధికారులను ఆదేశించారు. సమావేశంలో జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ, రవాణా శాఖ ఉప కమిషనర్ జిసి.రాజారత్నం, ఆర్‌డిఒ ఆర్‌సిహెచ్.శ్రీనివాస్, డిఎంహెచ్ఒ డాక్టర్ పి.జగదీశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో హత్యా రాజకీయాలు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక ఎక్కడ చూసినా అరాచకాలు, హత్యా రాజకీయాలే జరుగుతున్నాయని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ అన్నారు. మంగళవారం టిడిపి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆరిలోవలోని దళిత యువకుడు అమరేశ్వర్‌పై జరిగిన దారుణం విషయంలో కనీస చర్యలు తీసుకోపోవడం సరికాదన్నారు. కార్యక్రమంలో అచ్యుతరావు, పోతనరెడ్డి, మురళీమోహన్ రాజు పాల్గొన్నారు

శివానంద్ సేవలు వెలకట్టలేనివి

ప్రజాశక్తి - విశాఖపట్నం : శివానంద్ కుమార్ గ్రామీణ నీటి సరఫరా, పారిశుధ్య శాఖలో ఎనలేని సేవలు అందించారని, ప్రజలకు మంచి జరుగుతుందనుకుంటే ఎంత కష్టమైనా ఆ పని అయ్యే వరకూ విశ్రమించే వారు కాదని పలువురు వక్తలు తెలిపారు. ఆయన సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. మంగళవారం విశాఖ జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన శివానంద్ కుమార్ ఉద్యోగ విరమణ సభలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న విశాఖ జిల్లా పరిషత్ సిఇఒ పోలినాయుడు, డిపిఒ శ్రీనివాసరావు మాట్లాడుతూ శివానంద్‌తో తమకు తక్కువ కాలం సహవాసం ఉన్నప్పటికీ

శివానంద్ ఉద్యోగ విరమణ సభలో ప్రముఖులు

ఆయన వద్ద చాలా నేర్చుకున్నామని, ఆయన చాలా మంచివారని తెలిపారు. పనిపట్ల ఆయనకు ఎంతో నిబద్ధత ఉండేదన్నారు. విజయనగరం గ్రామీణ నీటి సరఫరా శాఖ ఎస్ఇ బి.ఉమాశంకర్ మాట్లాడుతూ శివానంద్ తనకు చాలా కాలం నుంచీ తెలుసునని, ఇద్దరం కలిసి పనిచేశామని తెలిపారు. నమ్మిన సిద్ధాంతం మేరకు ఆయన నడుచుకున్నారని గుర్తుచేశారు. పనిచేసిన ప్రతిచోటా శివానంద్ మంచి గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. ఆ శాఖ ఇఇలు, పిఆర్ ఇఇలు, డిఇలు శివానంద్‌తో ఉన్న అనుభవాలను నెమరువేసుకున్నారు అనంతరం శివానంద్ కుమార్‌ను ఘనంగా సత్కరించారు. శివానంద్ మాట్లాడుతూ ఉద్యోగ జీవితం అందరి సహాయ సహకారాలతో విజయవంతంగా ముగిసిందన్నారు. కార్యక్రమంలో ఆ శాఖ ఇంజినీరింగ్ సంఘం రాష్ట్ర కోశాధికారి ఎం.తిరుపతినాయుడు, విశాఖ జిల్లా నాయకులు మధుకర్, అనూష, రమ్య పాల్గొన్నారు.

FORMAT C-1

(For candidate to publish in Newspapers, TV)

DECLARATION ABOUT CRIMINAL CASES

(As per the judgement dated 25th September , 2018, of Hon'ble Supreme Court in WP (CIVIL) No. 535 of 2011 (Public Interest Foundation 7 Ors. Vs. Union of India and Anr.)

Name and address of candidate : **KANNAPARAJU KAMMILA, D.No.50-119-3/3/14, FLAT No. 402, 3rd Floor, Balaji Dolphin Enclave, SEETHAMMADHARA, VISAKHAPATNAM – 530013**

Name of the political party : **YUVAJANA SRAMIKA RYTHUCONGRESS PARTY (YSRCP).**

Name of Election : **ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

*Name of the Constituency : **23-VISAKHAPATNAM NORTH CONSTITUENCY.**

I,**KANNAPARAJUKAMMILA** candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

Pending Criminal Cases				Details about cases of conviction for criminal offences	
Sl. No.	Name of Court	Case No. and status of case	Section(s) of Acts concerned and brief description of offence(s)	Name Court & date(s) of order(s)	Description of offence (s) & Punishment imposed
1	Not Appli cable	FIR NO. 83/2023 OF II TOWN P.S, VISAKHA PATNAM Pending investi gation	U/s 354,323,509,341, 326(A),326(B), 506 r/w 147,120b r/w 34 IPC, 156(3) Cr PCon 21.04.23 at 10.00 Hrs. at women's College, South Jail Road, Visakhapatnam all the accused present, raised slogans and misbehaved with the complainant and others abused in vulgar language with an intention to outrage their modesty and pushed and cot hold her tuft and removed her chunny and threatened her to kill.K K RAJU shown as A-2	Not Applicable	Not Applicable
2	ACMM, VISAKHA PATNAM	CC NO. 2412/2019 (FIR No. 191/2019 OF IVTH TOWN P.S) Summons	U/s 188,171,341 IPC,34PA-1861. On 11.04.2019 at 18.00 hrs at Main Gate, GVMC Primary Sc hool, Railway New Colony, Polling Stations shouting heavily slogns against elections and restrained voters. K K RAJU shown as A-2.	Not Applicable	Not Applicable
3	Not Appli cable	FIR NO. 649/2018, Of AIR PORT P.S, VISAKHA PATNAM Pending Investigation	U/s 341,427 r/w 34 IPC On 25.10.2018 at 14.50 hrs at airport Junction on NH-16 Road blocked and restrained the moving vehicles and also Team Indis Players Bus . K K RAJU shown as A-1.	Not Applicable	Not Applicable

sd/- KANNAPARAJU KAMMILA,
23-VISAKHAPATNAM NORTH CONSTITUENCY.

అభివృద్ధిని చూసి ఓటు వేయాలి : గంటా

ప్రజాశక్తి -తగరపువలస : భీమిలి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గంటా శ్రీనివాసరావు మంగళవారం భీమిలి మండలంలోని దాకమర్రి, బోడమెట్టపాలెం, తాటితూరు, మూలకుద్దు, టి.నగరపాలెం, తాళ్లవలస గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 2014 నుంచి 2019 మధ్య కాలంలో తాను మంత్రిగా ఉంటూ చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని కోరారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, విశాఖ లోక్‌సభ అభ్యర్థిగా ఎం.శ్రీభరత్‌ను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ ఇంఛార్జి కోరాడ రాజబాబు, మండల అధ్యక్షులు డిఎఎన్.రాజు, నాయకులు సంకురుభుక్త ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

ఒకటో వార్డులో...

జివిఎంసి ఒకటో వార్డు పరిధి కొండపేట, కొత్తపేట, విల్సన్‌పేట, బంగ్లామెట్ట ప్రాంతాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ వార్డు అధ్యక్షులు టి.సూరిబాబు, నాయకులు ఎంవి.గురుమూర్తి, చిలకా నరసింగరావు, వానపల్లి సత్య, డి వెంకటేష్, గిడుతూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి- భీమునిపట్నం : భీమిలి నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి అడ్డాల వెంకటవర్మరాజు మంగళవారం భీమిలి మండలం తాళ్లవలస, జివిఎంసి పరిధి ఎండాడ, సాగర్‌నగర్, రుషికొండ ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రచార సభల్లో ఆయన మాట్లాడుతూ, దేశంలో కాంగ్రెస్ నాయకత్వంలోని ఇండియా వేదిక, ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.2 లక్షల రైతు రుణ మాఫీ, ఉపాధి కూలీలకు రోజుకు రూ.400 వేతనం, ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు, కెజి నుంచి పీజీ వరకు ఉచిత విద్య అందిస్తామని చెప్పారు. హస్తం గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, విశాఖ లోక్ సభ అభ్యర్థిగా పి.సత్యారెడ్డిని గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గాదం మహేష్, కదిరి జగన్నాధం తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వర్మ రాజు

ఆనందపురం మండలంలో ఇంటింటికీ నాగమణి

ఆనందపురం మండలంలో ప్రచారం చేస్తున్న నాగమణి

ప్రజాశక్తి -ఆనందపురం : ఆనందపురం మండలంలోని శోంఠ్యాం, దిబ్బమీదపాలెం, గొంతినవానిపాలెం, గండిగుండం గ్రామాల్లో భీమిలి నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి నాగోతి నాగమణి ప్రచారం నిర్వహించారు. తనకు కేటాయించిన బకెట్ గుర్తుపై ఓటువేసి గెలిపించాలని విజ్ఞప్తిచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎన్నికల నేపథ్యంలో ప్రజలను కలుసుకోవడం మధురానుభూతిగా ఉందన్నారు. తనకు ఓటు వేసి గెలిపిస్తే భీమిలి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని చెప్పారు. త్వరలో తన మేనిఫెస్టోను విడుదలచేస్తానన్నారు. చాలామంది యువత ప్రస్తుత రాజకీయాలపై అసహనం వ్యక్తం చేసి ఓటు హక్కును వినియోగించుకోవడానికి కూడా నిరాకరిస్తున్నారని, వారిని సైతం వ్యక్తిగతంగా కలుసుకొని అవగాహన కల్పించి, చైతన్య పరుస్తున్నట్లు చెప్పారు.

26వ వార్డులో 'జైభారత్'

ప్రజాశక్తి-సీతమ్మధార : జివిఎంసి 26వ వార్డులో ఉత్తర నియోజకవర్గం జై భారత్ నేషనల్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వివి.లక్ష్మీనారాయణ మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తాను ప్రచారానికి వెళ్తుంటే ప్రతి ఒక్కరూ ఆత్మీయునిగా, బంధువుగా ఆహ్వానిస్తున్నారని తెలిపారు. సమస్యలను వివరిస్తున్నారని చెప్పారు. చాకలి పేటలో సమస్యలను స్థానికులు వివరించారు. ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం లలితానగర్ కాలనీలోని సుమారు 40 మంది యువకులు లక్ష్మీనారాయణ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జైభారత్ నేషనల్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పద్మశాలీల ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి-వేపగుంట: స్థానికబిసి కాలనీలో జనసేన నాయకుడు చైతన్య మోటూరి ఆధ్వర్యాన పద్మశాలి కుటుంబాల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ, 98 శాతం పద్మశాలీలు కూటమితోనే ఉన్నారని తెలిపారు. పంచకర్ల విజయం సాధించిన తర్వాత పద్మశాలీ యువతీ యువకులకు ఉపాధి, చేతి వృత్తుల వారికి రుణాలు వచ్చేలా చూడాలని, కల్యాణ మండపాన్ని నిర్మించాలని కోరారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కూటమి తరుపున బరిలో ఉన్న జనసేన అభ్యర్థి పంచకర్ల రమేష్‌బాబు హాజరై మాట్లాడారు. తాను గెలిచాక సమస్యలను విడతవిడతలుగా పరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు శేశెట్టి అప్పారావు, దొడ్డి రాజారావు, శీరం అప్పారావు, వల్లభ దాసుప్రసాద్, నీల అప్పలరాజు, స్థానిక పద్మశాలి కుటుంబాలు పాల్గొన్నారు.

పవన్ కల్యాణ్ సభను విజయవంతం చేయాలి

ప్రచారం చేస్తున్న సోంబాబు

పెందుర్తి : మండలంలోని ఎస్ఆర్.పురంలో జనసేన నాయకుడు సోంబాబు ఆధ్వర్యాన మంగళవారం ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సోమునాయుడు మాట్లాడుతూ, పెందుర్తి కూడలిలో బుధవారం జనసేన అధినేత పవన్ కల్యాణ్ బహిరంగ సభ ఉందని, విజయవంతం చేయాలని కోరారు. కూటమి అభ్యర్థులు విడుదల చేసిన మేనిఫెస్టోను వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దూది వెంకటరమణ, టిడిపి నాయకులు గణేష్, ఎర్ర రమణ, గొల్లవెల్లి రమణ తదితరులు పాల్గొన్నారు.

మార్నింగ్ వాక్‌తో కెకె.రాజు ప్రచారం

ప్రజాశక్తి-సీతమ్మధార : జివిఎంసి 46వ వార్డు పరిధి డిఎల్‌బి గ్రౌండ్‌లో ఉత్తర నియోజకవర్గం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కెకె.రాజు మార్నింగ్ వాక్ చేస్తూ ప్రచారం నిర్వహించారు. స్థానిక క్రీడాకారులు బాక్సింగ్ కోచ్‌లు, వాకర్స్‌తో ముచ్చటించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సహకారంతో గడిచిన ఐదేళ్లతో నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఈ ఎన్నికల్లో వైసిపి విజయానికి సహకరించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, నాయకులు జివి.రవిరాజు, సేనాపతి అప్పారావు, పామోటి బాబ్జి పాల్గొన్నారు.

ఫరూఖ్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కెకె.రాజు ముస్లింపెద్దలు

ఎక్యూజె అధినేత, వైసిపి ముస్లిం మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐహెచ్ ఫరూఖ్ జన్మదినం కార్యక్రమంలో కెకె.రాజు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్తర నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు, కార్పొరేటర్ బర్కత్ అలీ పాల్గొన్నారు.

సీతమ్మధార రైతు బజార్ సమీపంలోని ఆక్సిజన్ టవర్స్‌లో కెకె.రాజు ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైసిపిని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సతీష్‌వర్మ పాల్గొన్నారు.

జివిఎంసి 53 వార్డు పరిధి శివనగర్‌కు చెందిన టిడిపి యూత్, మహిళలు మంగళవారం ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో వైసిపి నాయకుడు బత్తుల సంజీవనాయుడు ఆధ్వర్యాన వైసిపిలో చేరారు. ఉత్తర నియోజకవర్గం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కెకె.రాజు వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

చలివేంద్రాలు ఏర్పాటు

ప్రజాశక్తి -తగరపువలస : భీమిలి మండలం చిప్పాడ దివీస్ సంస్థ ఆధ్వర్యాన చిప్పాడ పంచాయతీ సిటీ నగర్, టి.నగరపాలెం సమీపంలో, గుడివాడ పంచాయతీ మద్దిపేటలో ఏర్పాటుచేసిన చలివేంద్రాలను సంస్థ సంక్షేమ అధికారి ఎం.విజయభాస్కరరావు మంగళవారం ప్రారంభించారు. ప్రస్తుతం ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున వాహనదారులు, ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు మజ్జిగ, రక్షిత నీరు చలివేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఆర్ మేనేజర్ డి.సురేష్‌కుమార్, ప్రతినిధులు ఎస్.శ్రీనివాసరావు, శేఖర్‌బాబు, నరసింహ, పైడినాయుడు పాల్గొన్నారు.

FORMAT C-1

(for Candidate to Publish in Newspapers, TV)

DECLARATION ABOUT CRIMINAL CASES

(As per the Judgement Dated 25th September Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest & Ors. Vs. Union of India)

Name and address of Candidate : **MARADANA JAGGUNAUDU** S/o.**LATE JAGANNADHAM** aged 58 years, resident of. D.NO. 71-31-634/1, GANDHIGRAM, VISAKHAPATNAM-530005,

Name of the Political Party : **COMMUNIST PARTY OF INDIA (MARXIST) CPI(M)**

Name of Election : **Andhra Pradesh Legislative Assembly**

Name of Constituency : **25 Gajuwaka**

I MARADANA JAGGUNAUDU S/o.**LATE JAGANNADHAM** aged 58 years, resident of. D.NO. 71-31-634/1, GANDHIGRAM, VISAKHAPATNAM-530005, a candidate for the above mentioned election, declare for public information the following details about my Criminal antecedents:

Sl. No	Pending Criminal Cases			Details about cases of Conviction for criminal offences	
	Name of Court	Case No and status of case	Section(s) of Acts concerned and brief description of offence(s)	Nameof Court & date (s) of order(s)	Description of offence(s) & punishment imposed
1.	**VIII AMMCOURT GAJUWAKA**	**FIR No. Cr.No.285/2014 of Gajuwaka Police Station, and case no. 74/2017 of VIII AMM Court Gajuwaka**	**U/S353,188, RW 34 IPC Protest Dharna**	Not Applicable	Not Applicable
2.	**II ACMM VSP**	**FIR No. Cr. No.19/2018 of Maharanipeta Police Station, VSP and CC 2542/2020 II ACMM vsp,**	**U/S143,188/341, 336 RW 34 IPC Protest Dharna**	Not Applicable	Not Applicable
3.	**Pending Investigation**	**FIR No. Cr. No.118/2023 of MVP Police Station, VSP**	**U/S142,341,353 IPC Protest Dharna**	Not Applicable	Not Applicable

**In the case of election to Council of States or Election to Legislative Council by MLAs mention the Election Concerned in place of Name of Constituency.*

MARADANA JAGGUNAUDU, S/o.**LATE JAGANNADHAM**

25 Gajuwaka Legislative Assembly Constituency Candidate

ప్రజాశక్తి
www.prajasakti.com
విశాఖ, అనకాపల్లి
బుధవారం
1 మే 2024

కలం మాట

ఎన్నికల్లో నా స్వరాలు

అక్కడ దురద ఎక్కువై కాదు
ఎన్నికల్లో వినిపిస్తున్న హామీలు
చెవుల్లో పుండ్లయి బాధపెడుతూ...
ఓటును నోటుతో కొందామని
తపస్సుతో వాడు నీ ముందు
మందు, విందు చిందులతో హాజరు
దశాబ్దాలుగా దేశం ఎదురుచూస్తోంది
విజ్ఞత గెలిపించే ఎన్నికల కోసం
ఎన్నికల్లో ఓటేయడమంటే
శ్వాసను సింహాసనం చేయడం
ఆ త్యాగం విలువ ఓ జాతీయగీతం
ఓటు స్వరాల్లో శృతులు తప్పితే
మన తప్పిదం దేశద్రోహాన్ని మోస్తూ...
అక్కడ అమృతం పంచుతున్నారు
దేవతల్లేరు...అంతా ఓటర్లే
తాగి తాగి కళ్ళన్నీ మసక
వెతికితే గుర్తులన్నీ మాయం
మత్తుగా ఉరితాడుకు వేలాడుతూ
బద్ధకాన్ని దుప్పటిలా కప్పుకుంటూ
ఓటుకు దూరంగా మేధావులు
మార్చురీ శవాలు గుర్తుకొస్తున్నాయ్
రేపు చచ్చాక తగలబెట్టేందుకు
కాటిలో చోటును సైతం కోల్పోతూ...

అక్కడ అమృతం పంచుతున్నారు
దేవతల్లేరు.... అంతా ఓటర్లే
తాగితాగి కళ్ళన్నీ మసక
వెతికితే గుర్తులన్నీ మాయం
మత్తుగా ఉరితాడుకు వేలాడుతూ
బద్ధకాన్ని దుప్పటిలా కప్పుకుంటూ
ఓటుకు దూరంగా మేధావులు
మార్చురీ శవాలు గుర్తుకొస్తున్నాయ్
రేపు చచ్చాక తగలబెట్టేందుకు
కాటిలో చోటును సైతం కోల్పోతూ...
వీధిలో ఆకలితో ఓ కుక్క పిల్ల
కాళ్లతో చెవుల్ని తెగ గీక్కోంటోంది

- డాక్టర్ కెజి.వేణు,
మొబైల్ : 98480 70084

రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

ర్యాండమైజేషన్ ప్రక్రియను పరిశీలిస్తున్న కలెక్టర్, ఎన్నికల పరిశీలకులు

ప్రజాశక్తి-విశాఖ కలెక్టరేట్: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా పోలింగ్ సిబ్బంది రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తయ్యింది. మంగళవారం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో నియోజకవర్గ సాధారణ పరిశీలకులు అమిత్‌శర్మ, గాజువాక, పశ్చిమ, ఎస్.కోట అసెంబ్లీ నియోజకవర్గాల సాధారణ పరిశీలకులు సీతారామ్ జాట్ సమక్షంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున ఆన్‌లైన్‌లో ఈ ప్రక్రియను పూర్తి చేశారు.

విశాఖ పార్లమెంటు పరిధిలో ఏడు నియోజకవర్గాల ఉండగా, ఆయా పోలింగ్ కేంద్రాలకు సరిపడా సిబ్బందిని కేటాయిస్తూ ర్యాండమైజేషన్ నిర్వహించారు. ఎన్నికల కమిషన్ నిబంధనలను అనుసరిస్తూ అధికారులకు పిఒలు, ఎపిఒలు, ఒపిఒలుగా మొత్తం 12,626 మందికి విధులు కేటాయించారు. సంబంధిత నమూనా ఆర్డర్ కాపీలను పరిశీలకులకు చూపించారు.

జిల్లాలో మొత్తం 1991 పోలింగ్ కేంద్రాలు ఉండగా 10 శాతం అదనపు సిబ్బంది కేటాయింపు నిబంధనను అనుసరించి వాటికి సరిపడా 2,184 మంది పిఒలను, 2,193 మంది ఎపిఒలను కేటాయిస్తూ మంగళవారం ర్యాండమైజేషన్ నిర్వహించారు. పోలింగ్ కేంద్రంలో ఓటర్ల సంఖ్య 800కి లోపు ఉంటే ముగ్గురు, 800 దాటితే నలుగురు ఒపిఒలను కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ విధానం మేరకు 7,361 మంది ఒపిఒల అవసరం కాగా, పది శాతం అదనపు సిబ్బంది కేటాయింపు నిబంధన మేరకు 8,249 ఒపిఒలను కేటాయించారు.భీమిలిలో 359, తూర్పులో 293, దక్షిణంలో 237, ఉత్తరంలో 275, పశ్చిమంలో 222, గాజువాకలో 306, పెందుర్తిలో 299 పోలింగ్ కేంద్రాలు ఉండగా, సంఖ్యను అనుసరిస్తూ పిఒ, ఎపిఒలను కేటాయించారు. వీరందరికీ ఈనెల 5, 6వ తేదీల్లో నిర్దేశించిన ప్రాంతాల్లో శిక్షణ ఉంటుందని, అందరూ శిక్షణ శిబిరాలకు హాజరుకావాలని కలెక్టర్ మల్లికార్జున ఆదేశించారు.

కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, ఎన్.ఐ.సి. అధికారులు చంద్రశేఖర్, పాషా, కలెక్టరేట్ ఎఒ దేవ్ ప్రసాద్ పాల్గొన్నారు.

తల్లడిల్లుతోన్న తాడి..!

చిన్నదే అయినా అత్యంత ముఖ్యమైన పరవాడ మండలంలోని తాడి గ్రామం తరలింపు సమస్య నేటికీ పరిష్కారానికి నోచుకోవడం లేదు. మరో రెండేళ్లు ఆగితే, రెండు దశాబ్దాలు పూర్తయ్యే ఈ సమస్యను. జగన్మోహన్‌రెడ్డి, చంద్రబాబుతో సహా ఐదుగురు ముఖ్యమంత్రుల పాలనలో నాలుగు ప్రభుత్వాలు మాటలు, మభ్యపెట్టడాలతోనే కాలయాపన చేశాయి. అనారోగ్యం, ఇతరత్రా సమస్యలతో తాడి ప్రజలు నానా అవస్థలు పడుతున్నా తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నాయి. ప్రజాసమస్యల పట్ల పాలక ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఏపాటిదో స్పష్టం చేయడానికి తాడి తరలింపు ఉదంతం మచ్చుతునక.

- హామీలకే పరిమితమైన తరలింపు
- ఫార్మా కాలుష్యంతో జనం ఉక్కిరిబిక్కిరి
- అనారోగ్య సమస్యలతో సతమతం
- నియంత్రణ లేని ఔషధ పరిశ్రమల కాలుష్యం
- హామీలను అటకెక్కించేసిన టిడిపి, వైసిపి

ప్రజాశక్తి-అనకాపల్లి ప్రతినిధి

జిల్లాలోని పరవాడలో 2,400 ఎకరాల విస్తీర్ణంలో 2006లో జవహర్‌లాల్ నెహ్రూ ఫార్మాసిటీ ప్రారంభించారు. డెవలపర్‌గా ర్యాంకీ పగ్గాలు తీసుకుంది. ప్రస్తుతం ఫార్మాసిటీలో90 పరిశ్రమలున్నాయి. గ్రీన్‌బెల్ట్ స్థలం సహా ర్యాంకీ అమ్ముకొని సొమ్ము చేసుకోవడంతో పరిశ్రమలకు, తాడికి మధ్యనున్న దూరం తగ్గిపోయింది. ఫార్మా కంపెనీలకు, తాడికి మధ్య రోడ్డు మాత్రమే వుంది. కంపెనీల ఉత్పత్తి ప్రారంభమైనప్పటి నుంచి తాడికి కష్టాలు ఆరంభమయ్యాయి. డెవలపర్‌గా వ్యవహరిస్తున్న ర్యాంకీ డబ్బులు పోగేసుకోవడం తప్ప, కాలుష్య నియంత్రణ చర్యలు ఏనాడూ చేపట్టలేదు. కంపెనీల విడుదల చేస్తున్న కాలుష్యంతో తాడి ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. భూగర్భ జలాలు కలుషితం కావడంతో తాగడానికి మంచినీరు కూడా దొరకని పరిస్థితి ఏర్పడింది. తాడి, చినతాడి, బిసికాలనీ ప్రజలు రోగాల పాలవడంతో తాడి తరలింపు అంశం ముందుకొచ్చింది. ప్రధాన రాజకీయ పార్టీలకు తాడి తరలింపు అంశం ఎన్నికల అజెండా అయింది. చంద్రబాబు నాయుడు, జగన్మోహన్‌రెడ్డి హయాంలో తాడి తరలింపు ఒకడుగూ ముందుకు కదలకపోవంతో ఈ రెండు పార్టీలూ ఇప్పుడు ఈ సమస్యను వదిలేశాయి.

'మరో వారం పది రోజుల్లో తాడి గ్రామానికి సంబంధించి అవసరమైన రూ.56 కోట్లు ఇచ్చి న్యాయం చేస్తాం' అని 2022 ఏప్రిల్ 28న సబ్బవరం మండలం పైడివాడ అగ్రహారంలో జరిగిన సభలో సిఎం జగన్మోహన్‌రెడ్డి హామీ ఇవ్వడంతో తమ గ్రామాన్ని తరలిస్తారని బాధిత ప్రజలు ఆశపడ్డారు. మాటిచ్చిన సిఎం హామీని మర్చిపోయారు. ఫార్మా కాలుష్యంతో అనేక బాధలుపడుతున్న తమను సురక్షిత ప్రాంతానికి తరలించాలని తాడి బాధితుల సంక్షేమ సంఘం నేతృత్వాన తాడి, చినతాడి, బిసికాలనీ ప్రజలెంతో కాలంగా పోరాడుతూనే ఉన్నారు. చివరకు తరలింపు హామీ లభించినా పరిహారం, పునరావాసం చెల్లింపునకు సరిపడా నిధులు విడుదల చేయలేదు.

చంద్రబాబు ప్రభుత్వం 2019 ఫిబ్రవరి 6న తాడి, చినతాడి, బిసికాలనీ వాసులను పెదముషిడివాడ తరలించడానికి రూ.57.63 కోట్లు విడుదలచేస్తూ జిఒ 29 విడుదల చేసింది. ఇళ్లకు పరిహారం, రవాణా ఛార్జీలు చెల్లింపు, ఇంటి స్థలం, ఇళ్ల నిర్మాణం వంటి పైపై అంశాలకే ప్రభుత్వం పరిమితమైంది తప్ప, 2013 భూసేకరణ చట్టం ప్రకారం భూములకు పరిహారం, పరిహారం, పునరావాసం కల్పించాలన్న ప్రధాన డిమాండ్‌ను విస్మరించింది. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం రూ.56 కోట్లు చెల్లిస్తామని ప్రకటించి మర్చిపోయింది.ఇళ్లతో పాటు భూములకు న్యాయమైన పరిహారం చెల్లిస్తే సురక్షిత ప్రాంతానికి వెళ్లిపోవడానికి తాడి ప్రజలు సిద్ధంగావున్నా, తరలించడానికి ప్రభుత్వాలు ముందుకు రావడం లేదు. 2017లో సర్వే నివేదిక కాకుండా తాజాగా సర్వేచేసి మేజర్లందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించి, ప్రస్తుత ధరల ప్రకారం ఇళ్లకు పరిహారం, ఇళ్ల నిర్మాణాలకు డబ్బులివ్వాలని బాధితులు కోరుతున్నారు.

ఫార్మా కాలుష్యంతో ఉక్కిరిబిక్కిరవుతున్న తాడి ప్రజలు దుర్వాసన భరించలేక గ్రామాన్ని విడిచి వెళ్లిపోవాల్సిన పరిస్థితి నెలకొంది. తరలింపుపై ప్రభుత్వాలు మీనమేషాలు లెక్కించడంతో గ్రామాల్లోవున్న వారికి ఒంటిపై దద్దుర్లు, శ్వాస, కిడ్నీ సమస్యలతో బాధపడుతున్నారు. చివరకు తాడి తరలింపు జరగలేదుగానీ దీనికి ఆనుకొని కొత్త ఫార్మా పరిశ్రమలు, వ్యర్థాలు నిల్వచేసే ల్యాండ్‌ఫిల్ వంటివి మాత్రం వస్తున్నాయి.

8వ వార్డులో ఎంవివి పాదయాత్ర

ఎంవివికి హారతులిస్తున్న మహిళ

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : వైసిపి తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవివి.సత్యనారాయణ మంగళవారం జివిఎంసి ఎనిమిదో వార్డులో తన పాదయాత్రను కొనసాగించారు. 99వ రోజుకు చేరుకున్న ఆయన పాదయాత్ర ఎంవిపి.కాలనీ, గొల్లవీధిల్లో ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలే తమను గెలిపిస్తాయని అన్నారు. తూర్పు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మత్స్యకార కార్పొరేషన్ ఛైర్మన్ పేర్ల విజయ్‌చంద్ర, వైసిపి జిల్లా అధ్యక్షులు కోలా గురువులు, రాష్ట్ర కార్యదర్శి పివి.నారాయణ, ముvvల సురేష్, వాసుపల్లి ఎల్లాజీ పాల్గొన్నారు.

పెదజాలారిపేట ప్రచారంలో
శ్రీభరత్ సతీమణి తేజస్విని

వెలగపూడితో కలిసి పోస్టర్లను ఆవిష్కరిస్తున్న తేజస్విని

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : టిడిపి విశాఖ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎం.శ్రీభరత్‌ను గెలిపించాలని ఆయన సతీమణి తేజస్విని కోరారు. ఆమె మంగళవారం విశాఖ తూర్పు నియోజకవర్గంలోని 19వ వార్డు పెద జాలరి పేటలో ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్నారు. ఈ ఎన్నికల్లో టిడిపిని గెలిపించి దుర్మార్గులకు బుద్ధి చెప్పాలని కోరారు. తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి వెలగపూడి రామకృష్ణబాబు మాట్లాడుతూ అన్ని వేళల్లో తాను అందుబాటులో ఉంటానన్నారు. కార్యక్రమంలో విఎంఆర్‌డిఎ మాజీ ఛైర్మన్ అక్కరమాని విజయ నిర్మల, వార్డు కార్పొరేటర్ నొల్లు నూకరత్నం, ఆమె తండ్రి రాజు పాల్గొన్నారు.

సేవకు మరో ఛాన్సివ్వండి

ఎన్నికల ప్రచారంలో దర్జీ అవతారమెత్తిన వాసుపల్లి

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : ప్రజలకు సేవ చేసేందుకు మరోసారి ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని దక్షిణ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్ కోరారు. మంగళవారం 36వ వార్డు సాలిపేటలో ప్రచారం చేశారు.ఈ సందర్భంగా టైలరింగ్ షాపుకు వెళ్లిన వాసుపల్లి, మిషన్ ఎక్కి కుడుతూ దర్జీ అవతార మెత్తారు..ఈ సందర్భంగా మాట్లాడుతూ. వైసిపి ప్రభుత్వం చేసిన మంచి పనులే, నేడు ప్రజలు బ్రహ్మరథం పట్టేలా చేస్తున్నా యని ఆనందం వ్యక్తం చేశారు..చంద్రబాబు, పవన్ కల్యాణ్ బూటకపు హామీల నమ్మొద్దని పిలుపునిచ్చారు. ప్రచారంలో ఎన్నికల పరిశీలకుడు ద్రోణరాజు శ్రీవాత్సవ్, గంపల గిరిధర్, మూగి శ్రీనివాసరావు వార్డు కార్పొరేటర్ మాసిపోగు మేరీ జోన్స్, మాజీ కార్పొరేటర్ పోతరాజు (పులి), రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి ఖాజవలీ, షేక్ రఫీ, షబ్బీర్ సయ్యద్, గౌస్, అలీమ్, నజీర్ ఎండి మంజరు, కణితి రమణమ్మ, కాకి పద్మ, రమణి, భాను, విజయ, స్వప్న పాల్గొన్నారు.

విస్తృతంగా ఇండియా ఎన్నికల ప్రచారం

సిపిఎం, ఇండియా వేదిక పార్టీల నేతలతో కలిసి ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వెంకటేష్

ప్రజాశక్తి- అనకాపల్లి : సిపిఎం, సిపిఐ, ఆప్ పార్టీలు (ఇండియా వేదిక) బలపర్చిన అనకాపల్లి కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి వేగి వెంకటేష్, ఎమ్మెల్యే అభ్యర్థి ఐఆర్.గంగాధర్‌ను గెలిపించాలని కోరుతూ స్థానిక రఘురాం కాలనీలో మంగళవారం కాంగ్రెస్, సిపిఎం నాయకులు ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి వెంకటేష్ మాట్లాడుతూ బిజెపి అనుకూల పార్టీలను ఓడించి, కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే రైతులు పేదలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గంట శ్రీరామ్, కాళ్ల తెలయ్య బాబు, బి.ఉమామహేశ్వరరావు, డి.శ్రీనివాసరావు, బి.నూక అప్పారావు, కాంగ్రెస్ నాయకులు కాళ్ళ వెంకట సత్యనారాయణ, కత్తిరిం శ్రీదర్, తుట్ట రమణ, గౌరీపట్నం గుణం బాబు, సేనాపతి రాజు తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని వేటజంగాలపాలెం గ్రామంలో మంగళవారం ఉపాధి హామీ కూలీలతో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వేగి వెంకటేష్ సమావేశమై మాట్లాడారు. ఉపాధి కూలీలకు రోజువారి వేతనం రూ.400కు పెంచుతామన్నారు. దళిత సమన్వయ కమిటీ జిల్లా కార్యదర్శి ఎగ్గాడ భాస్కర్, అనకాపల్లి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఐఆర్ గంగాధర్, క్వారీ కార్మిక సంఘం నాయకులు పడాల ఈశ్వరరావు, చెక్క రాంబాబు, కాంగ్రెస్ నాయకులు దాసరి సంతోష్ కుమార్, కొల్లి సత్యరావు మాట్లాడారు.

చోడవరంలో కాంగ్రెస్ అభ్యర్థి ప్రచారం

చోడవరం : ఇండియా వేదిక బలపర్చిన చోడవరం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జగతా శ్రీనివాస్ చోడవరం పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం వామపక్ష నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఇంటి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ మేనిఫెస్టో ప్రజలకు తెలియజేసి హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరారు. రైతులకు రుణమాఫీ, మహిళలకు నగదు బదిలీ, రాష్ట్రానికి ప్రత్యేక హోదా, రైతులకు గిట్టుబాటు ధరతో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎస్‌వి నాయుడు, ఈ.చిరంజీవి, సిపిఐ నాయకులు రెడ్డిపల్లి అప్పలరాజు, కాంగ్రెస్ నాయకులు సయ్యపరెడ్డి సత్యనారాయణ, పడాల కొండలరావు, శనివాడ నూకరాజు పాల్గొన్నారు.

'ఆడారి'పై వీరాభిమానం!

కుడి చేతి దండపై పచ్చబొట్టు వేసుకున్న వైసిపి కార్యకర్త

అనిల్ కుమార్‌ను అభినందిస్తున్న ఆనంద్‌కుమార్

ప్రజాశక్తి -గోపాలపట్నం : జివిఎంసి 89వ వార్డుకు చెందిన వైసిపి కార్యకర్త యాచర్ల అనిల్‌కుమార్ పశ్చిమ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనందకుమార్‌పై తన వీరాభిమానాన్ని చాటుకున్నాడు. తన కుడి చేతి దండపై ఆనంద్‌కుమార్ చిత్రాన్ని పచ్చబొట్టు వేయించుకున్నాడు. పశ్చిమ వైసిపి సమన్వయకర్తగా బాధ్యతలు స్వీకరించి నప్పటి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ, సొంత నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు, పేదలకు పింఛన్లు, ఆర్థికసాయం అందిస్తున్న ఆడారి చేపడుతున్న కార్యక్రమాలతో విపరీతమైన అభిమానం పెంచుకున్న అనిల్‌కుమార్, దాన్ని చేతిపై టాటూ వేయించుకుని చూపించాడు. వీరాభిమాని అనిల్‌కు ఆనందకుమార్ అభినందించాడు. వైసిపి విజయాన్ని యువత కోరుకుం టున్నదనడానికి ఇదే నిదర్శనమని ఆడారి ఆనందకుమార్ అన్నారు.

91వార్డులో విస్తృత ప్రచారం

వైసిపి అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ సీనియర్ నేత బెహరా భాస్కరరావు ఆధ్వర్యంలో 91వ వార్డు లక్ష్మీ నగర్, రామకృష్ణనగర్, పాత గోపాలపట్నం ప్రాంతాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు.పశ్చిమ ఎమ్మెల్యేగా ఆడారి ఆనందకుమార్, విశాఖ ఎంపీగా బొత్స ఝాన్సీని ఫ్యాన్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గునిశెట్టి శ్రీనివాసరావు, 92వ వార్డు అధ్యక్షులు గొర్లె అప్పలస్వామి నాయుడు, వైసిపి శ్రేణులు పాల్గొన్నారు.

అభ్యర్థులకు ఎన్నికల నియమావళిపై అవగాహన ఉండాలి

ఎన్నికల సాధారణ పరిశీలకులు దర్జీత్ సింగ్ మంగత్

ప్రజాశక్తి-అనకాపల్లి

ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఎన్నికల నియమావళిపై సంపూర్ణ అవగాహన కలిగించుకోవాలని సాధారణ పరిశీలకులు దర్జీత్ సింగ్ మంగత్ అన్నారు. కలెక్టరు కార్యాలయంలో మంగళవారం ఎంపీ అభ్యర్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎవరిపైనా దుష్ప్రచారం చేయకూడదని, ప్రార్థనా స్థలాలు, మతపర ప్రదేశాలు ప్రచారానికి నిషిద్ధమని పేర్కొన్నారు. ప్రచార వాహనాలు, సామగ్రి మొదలైన వాటికి ముందుగా అనుమతి తీసుకోవలసి వుంటుందన్నారు. నిబంధనలను పాటించని వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. వ్యయ పరిశీలకులు గోపాలస్వామి మాట్లాడుతూ అభ్యర్థులు ప్రత్యేక బ్యాంకు ఖాతా ప్రారంభించి, దాని ద్వారానే తమ ప్రచార వ్యయ లావాదేవీలు నడపవలసి వుంటుందని స్పష్టం చేశారు. ఖర్చుకు సంబంధించి మూడు పర్యాయాలు తనిఖీలు జరుగుతాయని, నిర్దేశించిన సమయంలో అక్కౌంట్స్ అధికారికి వివరించాలని సూచించారు. రూ.10 వేల వరకు నగదు చెల్లింపులు చేయాలని, అంతకు మించితే బ్యాంకు చెక్, అకౌంట్ పే ద్వారా జరపాలన్నారు. ప్రచార సామగ్రికి ముందస్తు అనుమతులు తప్పని సరిగా తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి మాట్లాడుతూ అభ్యర్థులందరికీ సమాన హక్కులు, బాధ్యతలు వుంటాయన్నారు. ఎన్నికలకు సంబంధించి ఏ విషయమైనా సంబంధిత ఎన్నికల విభాగాల నుండి పొందవచ్చని చెప్పారు. ఈ సమావేశంలో పోలీసు పరిశీలకులు డాక్టర్ రాకేష్ కుమార్, అనకాపల్లి ఎంపీ అభ్యర్థులు, వారి ఏజెంట్లు, ఎన్నికల విభాగాల నోడల్ అధికారులు పాల్గొన్నారు.

బిక్కుబాబు దంపతులను సత్కరిస్తున్న దృశ్యం

బిక్కుబాబు, సోమేశ్వరరావులకు ఘన సత్కారం

ప్రజాశక్తి-అనకాపల్లి

ఎపిఎస్ ఆర్‌టిసి అనకాపల్లి డిపో కండక్టర్ కేశవ్ మటం బిక్కు బాబు (కె.బిక్కుబాబు), వెంపరాల సోమేశ్వరరావు ఉద్యోగ విరమణ సందర్భంగా వారిని మంగళవారం ఘనంగా సత్కరించారు. స్థానిక వివేకానంద హాల్లో ఎస్‌డబ్ల్యుఎఫ్ రీజనల్ కార్యదర్శి పిఎన్‌వి.పరమేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సన్మాన సభలో ఎన్ఎంయు నాయకులు పి.సుధాకర్, వేపాడ శ్రీనివాస్, ఇయు నాయకులు ఎమ్మెస్.రావు, డిఎన్ మూర్తి, జివి.రమణ, వైఎస్ఆర్ఇయు నాయకులు ఎఎస్.పాత్రుడు, జై భీమ్ అసోసియేషన్ నాయకులు బివిఎస్ నారాయణ, ఎస్‌డబ్ల్యుఎఫ్ నాయకులు బి.వి.రావు, రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు వి.పోతురాజు, డిపో సిస్టం సూపర్వైజర్ కేస్ కుమార్ తదితరులు మాట్లాడారు. బిక్కు బాబు బంధువులు, నివాస ప్రాంతంలోని అపార్ట్మెంట్ వాసులు, నర్సీపట్నం డిపో నాయకులు, ఉమ్మడి విశాఖ జిల్లా డిపోల కార్మికులు, యూనియన్లకు అతీతంగా సుమారుగా 500 మంది కార్మికులు పాల్గొని సన్మానించారు.

నలుగురు జూదరుల అరెస్టు

ప్రజాశక్తి - బుచ్చయ్యపేట : మండలంలోని గొర్లిపాలెం శివారు ప్రాంతంలో సోమవారం రాత్రి పేకాట శిబిరం దాడి చేసి నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేసి కేసు నమోదు చేసినట్లు బుచ్చయ్యపేట ఎస్సై డి.ఈశ్వరరావు తెలిపారు. వీరి నుండి రూ.2730 నగదు, రెండు బైక్‌లను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.

ఘన జీవామృతం తయారీపై అవగాహన

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : శ్రీకాకుళం జిల్లా ఎచ్చర్ల కింజరాపు ఎర్రన్నాయుడు వ్యవసాయ కళాశాల విద్యార్థులు మండలంలోని పి.భీమవరం గ్రామంలో రైతులకు మంగళవారం ఘన జీవామృతం తయారీ విధానంపై అవగాహన కల్పించారు. జీవామృతం వినియోగం వల్ల అధిక దిగుబడి వస్తుందని తెలిపారు. ఆవు మూత్రం, ఆవు పేడ, బెల్లం, శెనగపిండి వినియోగించి తయారు చేయాలన్నారు. కార్యక్రమంలో శశికళ, పూజిత, పల్లవి, షారోన్ తేజస్విని, ప్రత్యూష, రైతులు పాల్గొన్నారు.

టిడిపి నుంచి వైసిపిలో పలువురు చేరిక

వైసిపి చోడవరం అభ్యర్థి ధర్మశ్రీ సమక్షంలో వైసిపిలో చేరిన దృశ్యం

ప్రజాశక్తి-చోడవరం : బుచ్చయ్యపేట మండలం ఎల్‌బిపి అగ్రహారం గ్రామానికి చెందిన 25 మంది యువకులు తెలుగుదేశం పార్టీ నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. స్థానిక పార్టీ కార్యాలయంలో వారికి వైసిపి అభ్యర్థి కరణం ధర్మశ్రీ కండువాలు వేసి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ఉపసర్పంచ్ మొల్లి శ్రీను, ఎంపీటీసీ పినబోయిన గంగరాజు, యాదవ సంఘం అధ్యక్షుడు కోన అప్పలనాయుడు, 22 మంది యువకులు ఉన్నారు. ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది కాండ్రేగుల డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

దేవరాపల్లి : దేవరాపల్లి మండల కేంద్రంలోని టిడికి చెందిన 25 కుటుంబాలు వైసిపి అనకాపల్లి ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు సమక్షంలో మంగళవారం వైసిపిలో చేరారు. గుల్లిపల్లి వెంకట సన్యాసినాయుడు ఆధ్వర్యంలో చిటికిరెడ్డి రమణమ్మ, చిటికిరెడ్డి అప్పారావు, చిటికిరెడ్డి ఈశ్వరరావు, శ్రీను, నాయుడు, కొలపోరి నరసింహమూర్తి, ఈరిబిల్లి అప్పలనాయుడు తదితరులు చేరారు.

వైసిపి అభ్యర్థి రాజు ప్రచారం

అచ్యుతాపురం : వైసిపి ఎలమంచిలి అభ్యర్థి యువి.రమణమూర్తిరాజు మంగళవారం అచ్యుతాపురం, రాంబిల్లి, మునగపాక ఎలమంచిలి మండలాలలో ఎన్నికల ప్రచారం చేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేయాలని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ యు.సుకుమార్ వర్మ, జడ్పీటీసీ లాలం రాంబాబు, జెడ్పీ కో-ఆప్షన్ సభ్యులు నర్మల కుమార్, మాజీ ఎంపిపి చేకూరి శ్రీనివాసరాజు, వడిశెల శ్రీనివాసరావు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

పింఛన్లు నగదు రూపేణా నేరుగా అందించాలి

ఐద్వా జిల్లా అధ్యక్షులు పి.మాణిక్యం

ప్రజాశక్తి-పరవాడ

రాష్ట్ర ప్రభుత్వం అందించే సామాజిక పింఛన్లను లబ్ధిదారులకు నగదు రూపేన నేరుగా అందించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) అనకాపల్లి జిల్లా అధ్యక్షురాలు పి.మాణిక్యం, సంయుక్త కార్యదర్శి డి.డి.వరలక్ష్మి ఎన్నికల కమిషనర్‌కు మంగళవారం వినతిపత్రం సమర్పించారు. సామాజిక పింఛన్ల సొమ్మును లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో వేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం సరికాదని పేర్కొన్నారు. వృద్ధులు, వితంతువులు, అంగవైకల్యం కలిగిన బ్యాంకుకు వెళ్లి డబ్బులు తెచ్చుకోవడానికి ఇబ్బంది పడతారని, అందువల్ల సచివాలయం సిబ్బంది ద్వారా లబ్ధిదారులకు అందజేయాలని కోరారు.

పింఛన్లు బ్యాంకు ఖాతాల్లో జమ

మునగపాక : మే, జూన్ నెల పింఛన్లు లబ్ధిదారులకు నగదు రూపంలో కాకుండా డిబిటి విధానంలో వారి బ్యాంకు ఖాతాలో జమ చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు స్థానిక ఎంపీడీవో మన్మధరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. లబ్ధిదారుల ఆధార్ నెంబర్‌తో అనుసంధానమై ఉన్న బ్యాంకు ఖాతాలో నేరుగా పింఛన్ సొమ్ము జమ చేస్తున్నట్లు పేర్కొన్నారు. అయితే వికలాంగులు, మంచం లేదా వీల్ చైర్‌కు పరిమితమైన వారికి, సైనిక సంక్షేమ పింఛన్లు అందుకుంటున్న వారికి గత నెలలో మాదిరిగానే గ్రామ వార్డు సచివాలయాల ఉద్యోగులు ఇంటి వద్దకే వచ్చి పింఛన్లను పంపిణీ చేస్తారని తెలిపారు.

వికలాంగుల నిరసన

ప్రజాశక్తి-అనకాపల్లి : పింఛన్ల పంపిణీ విషయంలో ఎన్నికల కమిషన్ ఆదేశాలను బేఖాతరు చేస్తూ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పాత్రపల్లి వీరు యాదవ్ ఆధ్వర్యంలో అనకాపల్లి ఎన్టీఆర్ మార్కెట్ యార్డులోని గాంధీ విగ్రహం ముందు వికలాంగులు మంగళవారం నిరసన తెలిపారు. ఎలక్షన్ కమిషన్ మే నెల పింఛన్లను సచివాలయ, ప్రభుత్వ సిబ్బందిని వాడుకొని పంపిణీ చేయమని, గత తప్పిదాలు చోటు చేసుకోకూడదని ఇచ్చిన ఆదేశాలను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి బేఖాతర్ చేయడం దుర్మార్గమన్నారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో రెండు ఇళ్లు దగ్ధం

ప్రజాశక్తి-కె.కోటపాడు

మండలంలోని గొండుపాలెం గ్రామంలో విద్యుత్ సర్క్యూట్ వల్ల మంటలు వ్యాపించి రెండు పూరిళ్లు దగ్ధమయ్యాయి. గ్రామానికి చెందిన తుపాకుల పార్వతి, తుపాకుల నందిని ఇళ్లలోని వస్తువులన్నీ కాలి బూడిదయ్యాయి. సుమారు రెండు ఇళ్లలోనూ రూ.2లక్షల విలువైన ఆస్తినష్టం వాటిల్లింది. కొంతమొత్తం నగదు కూడా దగ్ధమైంది. ఘటన స్థలానికి చేరుకున్న సబ్బవరం అగ్నిమాపక శకట సిబ్బంది మంటలను అదుపు చేశారు. విషయం తెలిసిన వెంటనే వైసిపి అనకాపల్లి ఎంపీ అభ్యర్థి, డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు ఘటన స్థలానికి చేరుకొని బాధితులను పరామర్శించి ఆర్థిక సహకారం అందించారు. జరిగిన నష్టాన్ని అంచనా వేసి నష్టపరిహారం అందించాలని అధికారులను కోరారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ వంటాకు శ్రీను, ఉమా శంకర్, బండారు అప్పలపాత్రుడు వాలకాల ముత్యపాత్రుడు ఉన్నారు.

పలుచోట్ల 'కూటమి' ప్రచారం

ప్రజాశక్తి- కశింకోట : అనకాపల్లి బిజెపి ఎంపీ, జనసేన ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ సినీ నటి, జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు ఖుష్బూ కశింకోట గ్రామంలో మంగళవారం ప్రచారం చేశారు. ఆఫీసియల్ కాలనీ, మెయిన్ రోడ్, కస్పావీధి, గాడి వీధి, ద్వారపురెడ్డి వీధి ప్రాంతాల్లో ఈ ప్రచారం సాగింది. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ మాధవ్, కూటమి నాయకులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, పెదపాటి కళ్యాణి, వేగి గోపికృష్ణ, సిద్ధిరెడ్డి శ్రీనివాసరావు, పెంటకోట రాము, కాండ్రేగుల సతీష్, మాజీ ఎంపిపిలు పెంటకోట లక్ష్మి, వేగి రామకోటి పాల్గొన్నారు.

అనకాపల్లిలో ప్రచారం

అనకాపల్లి : అనకాపల్లి జిల్లా అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ ఆధ్వర్యంలో గవరపాలెం కొణతాల సుబ్రహ్మణ్యం కల్యాణ మండపంలో మంగళవారం ఆత్మీయ సమావేశం జరిగింది. ఇందులో జనసేన అభ్యర్థి కొణతాల రామకృష్ణ, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ పాల్గొన్నారు. జివిఎంసి 84, 81 వార్డుల్లో వార్డులో కూటమి నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు.

జనసేన అభ్యర్థి ప్రచారం

అచ్యుతాపురం : మండలంలోని వీర్లి ధర్మవరం, జి.ధర్మవరం, మడుతురు గ్రామాలలో మంగళవారం ఎలమంచిలి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి సుందరపు విజయ్ కుమార్, బిజెపి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ ప్రచారం చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు, లాలం భవాని భాస్కర్, రాజాన రమేష్ కుమార్, ఎం.శ్రీవేణి, బి రాందాస్ పాల్గొన్నారు.

పైడివాడలో కూటమి నాయకులు ప్రచారం

సబ్బవరం : మండలంలోని పైడివాడ గ్రామంలో కూటమి అభ్యర్థిని గెలిపించాలని ఉపాధి హామీ పథకం కూలీలను ఉమ్మడి కూటమి నేతలు కలిశారు. ఎంపీగా సిఎం.రమేష్‌ను, ఎమ్మెల్యేగా పంచకర్ల రమేష్‌బాబును గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సీరం అప్పలరాజు, బి అప్పలరాజు, సురేష్, బి రాజు, రాము, నర్సింగరావు, భాస్కర్ నాయుడు పాల్గొన్నారు.

జనసేన చేరిన వైసిపి కార్యకర్తలు

పరవాడ : ముత్యాలమ్మపాలెం సర్పంచ్ చింతకాయల సూజాత ముత్యాలు ఆధ్వర్యంలో ఆ గ్రామానికి చెందిన వైసిపి నాయకులు జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి పంచకర్ల రమేష్ బాబు సమక్షంలో మంగళవారం ఆ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి చింతకాయల అమ్మోరు, కోఆప్షన్ సభ్యులు మైలపల్లి అప్పన్న, జనసేన నాయకులు బుగిడి రామ గోవిందరావు, బొద్దపు శ్రీనివాసరావు, ఎం.సన్యాసినాయుడు, పాల్గొన్నారు.

పవన్ కల్యాణ్ బహిరంగ సభను జయప్రదం చేయండి

అచ్యుతాపురం : అచ్యుతాపురం జంక్షన్‌లో బుధవారం సాయంత్రం జరిగే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ బహిరంగ సభను విజయవంతం చేయాలని జనసేన

మాట్లాడుతున్న సినీ నటి ఖుష్బూ

ఎలమంచిలి ఎమ్మెల్యే అభ్యర్థి సుందరపు విజయ్ కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన తన స్వగృహంలో విలేకరులతో మాట్లాడారు. సమావేశంలో కూటమి నాయకులు రాజాన రమేష్ కుమార్, జనపరెడ్డి నర్సింగ్‌రావు, బి రాందాసు, జనపరెడ్డి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీలతో టిడిపి నేతల సమావేశం

బుచ్చయ్యపేట : మండలంలోని తురకలపూడిలో ఉపాధి హామీ పథకం కింద చెరువు వద్ద పని చేస్తున్న కూలీలతో మంగళవారం టిడిపి నేతలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా టిడిపి జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్యబాబు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ఒక్క ఛాన్స్ అని చెప్పి అధికారంలోకి వచ్చి రాష్ట్రం అన్ని రంగాల్లోనూ నాశనం చేశారన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పివిఎస్ఎన్ రాజు, గోకివాడ కోటేశ్వరరావు విశాఖ డెయిరీ డైరెక్టర్ సత్యనారాయణ, కోరుకొండ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముసిలితల్లి అమ్మవారి పండగ

ప్రజాశక్తి-అనకాపల్లి : స్థానిక గవరపాలెం పంటపొలాల్లో వెలిసిన ముసిలితల్లి అమ్మవారి పండుగ మంగళవారం ఘనంగా జరిగింది. భక్తులు అమ్మవారికి పూజలు చేశారు. అనకాపల్లి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు డాక్టర్ యశ్వంత్, కొణతాల భాస్కరరావు, కొణతాల మురళీకృష్ణ, టిడిపి నాయకులు బిఎస్ఎంకె.జోగి నాయుడు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి భరత్‌కుమార్

అర్హులకు సంక్షేమ పథకాలు

-వైసిపి అభ్యర్థులు గణేష్, అనురాధ

ప్రజాశక్తి-గొలుగొండ: వైసీపీ ఐదేళ్ల పాలనలో అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందజేశామని నర్సీపట్నం వైసీపీ అభ్యర్థి పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. మంగళవారం సాయంత్రం అమ్మపేట, కొత్తమల్లంపేట, చిన్నయ్యపాలెం, గొలుగొండ, జోగుంపేట, సాలికమల్లవరం, పప్పుశెట్టిపాలెం తదితర గ్రామాలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చంద్రబాబు, అయ్యన్న చెప్పే మాయమాటలు నమ్మితే జనం మోస పోవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సుర్ల గిరిబాబు, ఎంపిపి గజ్జలపు మణికుమారి, మండల పార్టీ అధ్యక్షులు లెక్కల సత్యనారాయణ, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు పాల్గొన్నారు.

గొలుగొండ మండలంలో ప్రచారం చేస్తున్న గణేష్

అనకాపల్లిడెస్క్:నర్సీపట్నం మున్సిపాలిటీని అన్ని విధాలా అభివృద్ధి చేశామని నర్సీపట్నం సిట్టింగ్ ఎమ్మెల్యే, వైసీపీ అభ్యర్థి పెట్ల ఉమాశంకర్ గణేష్ తెలిపారు. మున్సిపాలిటీ 16వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ వార్డులో రూ.2కోట్లతో సీసీ రోడ్లు నిర్మించామన్నారు. ఈ కార్యక్రమంలో 16వ వార్డు కౌన్సిలర్ వీరమాచినేని జగదీశ్వరి, మున్సిపల్ వైస్ చైర్మన్ లు కోనేటి రామకృష్ణ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్‌లు, చింతకాయల సన్యాసిపాతుడు, గొలుసు నర్సింహమూర్తి, టౌన్ వైసిపి అధ్యక్షులు ఏకా శివ, వైసీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చీడికాడ:సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అమలు కావాలంటే వైసిపితోనే సాధ్యమని మాడుగుల నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అనురాధ తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పార్టీ మండల కన్వీనర్ గొల్లవిల్లి రాజబాబు ఆధ్వర్యంలో ఎంపీపీ జయమ్మ, జడ్పిటిసి శారద వరలక్ష్మిలతో కలిసి మంగళవారం మండలంలోని జైతవరం గ్రామంలో ప్రచారం చేపట్టారు. ఉపాధి పనులలో కూలీలతో మాట్లాడుతూ, ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనని, అనకాపల్లి పార్లమెంట్ అభ్యర్థిగా బూడి ముత్యాలనాయుడుని గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం బి.సింగవరం, అప్పలరాజుపురం, ఎల్బీ పట్నం, కండివరం, వీరభద్ర పేట, సిరిజం, కోణాం, మంచాల గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు నారాయణమూర్తి జానకి రామ్, పరవాడ మహేష్, అప్పారావు, చైతన్య పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రిన్సిపల్ శాస్త్రి

ఘనంగా శ్రీశ్రీ జయంతి

ప్రజాశక్తి-మాడుగుల: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహాకవి శ్రీశ్రీ జయంతి వేడుకలు మంగళ వారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సివిఎస్ఎస్ శాస్త్రి మాట్లాడుతూ, శ్రీ శ్రీ జీవిత విశేషాలను, రచనలను వివరించారు. తెలుగు ఉపన్యాసకులు డాక్టర్ పులవర్తి పైడిరాజు మాట్లాడుతూ, తెలుగు సాహిత్యంలో శ్రీ శ్రీ స్థానాన్ని మహాప్రస్థానం సుస్థిరం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ జి.జయలక్ష్మి, అధ్యాపకులు నాగేశ్వరరావు, నారాయణ, అప్పలనాయుడు, షర్మిలశ్రీ పాల్గొన్నారు.

సూక్ష్మ కళాకారుని ప్రతిభ

- చెక్కతో కార్మిక దినోత్సవ ప్రతిరూపం

ప్రజాశక్తి- నక్కపల్లి:మండలంలోని చినదొడ్డిగల్లు గ్రామానికి చెందిన సూక్ష్మ కళాకారుడు, కార్పెంటర్ దార్ల రవి మే డేను పురస్కరించుకుని కార్మిక వర్గానికి తన సూక్ష్మకళతో వందన సమర్పణ చేశాడు.కార్మిక చిహ్నాలను చెక్కతో చెక్కి, తన సూక్ష్మ కళను ప్రదర్శించాడు. కార్మిక శ్రమను ప్రభుత్వం గుర్తించి కార్మికులకు తోడ్పాటును అందించాలని కోరారు.

మాట్లాడుతున్న అయ్యన్న, ఎన్ఆర్ఐలు

'వైసిపి పాలనలో రూ.12 లక్షల కోట్ల అప్పులు'

ప్రజాశక్తి-అనకాపల్లిడెస్క్:వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత 12 లక్షల కోట్ల అప్పు చేసిందని ఎన్ఆర్ఐ ప్రతినిధులు ఆరోపించారు. మంగళవారం నర్సీపట్నం మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఇంటి వద్ద సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఐ రాజేష్‌లు మాట్లాడుతూ, వైసిపి పాలనలో అభివృద్ధి, సంక్షేమం జరగలేదన్నారు. ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. నర్సీపట్నం నియోజకవర్గంలో యువత గంజాయి, మత్తు పదార్థాలకు అలవాటు పడ్డారని తెలిపారు. డాక్టర్ హరిప్రసాద్ మాట్లాడుతూ, ప్రతి నియోజకవర్గంలో ఎన్ఆర్ఐ ఆఫీస్ ఏర్పాటు చేసి లక్ష ఉద్యోగాలు ఇవ్వడానికి 24 గంటల హెల్ప్ లైన్ ఉండేలా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ పాల్గొన్నారు

కూటమి అభ్యర్థుల ముమ్మర ప్రచారం

ప్రచారం చేస్తున్న అనిత

ప్రజాశక్తి-నక్కపల్లి:మండలంలోని ఉపమాక పంచాయతీ శివారు మనబాలవాని పాలెం, కొత్రవానిపాలెం గ్రామాల్లో మంగళవారం పాయకరావుపేట నియోజకవర్గం కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వంగలపూడి అనిత ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజాగళం యాత్ర చేపట్టారు. ఇంటింటికి తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కల్పిస్తూ ,సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గ్రామాలను అభివృద్ధి చేయడంతో పాటు, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి శెట్టి వెంకటేష్, నాయకులు జిల్లా పరిషత్ కో ఆప్షన్ మాజీ సభ్యులు కొండబాబు, కొప్పిశెట్టి బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

చీడికాడ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆంధ్ర రాష్ట్రాన్ని పూర్తిగా అంధకారంలోకి నెట్టేశారని టిడిపి మాడుగుల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యనారాయణమూర్తి విమర్శించారు. మండలంలోని చుక్కపల్లిలో గ్రామంలో సోమవారం రాత్రి ఎంపీ అభ్యర్థి సిఎం రమేష్ , మాడుగుల మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, సీనియర్ నాయకులు పైల ప్రసాద్‌రావులతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సూపర్ సిక్స్ పథకాలపై వివరించారు.మాడుగుల నియోజకవర్గం ను హైవే రోడ్డుకు లింకు కనెక్టివిటీ ఏర్పాటు చేసి అభివృద్ధికి తోడ్పడతామని సిఎం రమేష్ అన్నారు.

టిడిపిలో పలువురుచేరిక

గొలుగొండ:మండలంలోని పప్పుశెట్టిపాలెం గ్రామ పంచాయతీ నుండి ఎస్సీ వర్గానికి చెందిన 20 కుటుంబాలు వైసిపి నుండి టీడీపీలో చేరాయి. ఈ సందర్భంగా మాజీ మంత్రి, నర్సీపట్నం ఎన్డీఏ అభ్యర్థి చింతకరాయల అయ్యన్నపాత్రుడు వారికి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు లగుడు లక్ష్మణనాయుడు, దట్టెం వెంకటరమణ, రాజు, నర్సిపల్లి మోహన్, రాయపురం రాయపురెడ్డి నరసింహారెడ్డి, అడిగర్ల ప్రదీప్, మాకిరెడ్డి స్వామి పాల్గొన్నారు.

హైస్కూల్లో ప్రవేశాలకు స్పెషల్ డ్రైవ్

ప్రజాశక్తి-నక్కపల్లి:మండలంలోని ఉద్దండపురం హైస్కూల్లో ప్రవేశాలు జరుగుతున్నాయని, పిల్లలను చేర్పించాలని ప్రధానోపాధ్యాయులు డి.సత్యారావు కోరారు. మంగళవారం ఉపాధ్యాయులతో కలిసి గ్రామంలో విద్యార్థుల ప్రవేశాలకు ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహించారు. పాఠశాలలో విద్యాబోధన, సాధిస్తున్న ఫలితాలను తల్లిదండ్రులకు వివరిస్తూ తమ పిల్లలను తమ పాఠశాల్లో చేర్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఏడాది పదో తరగతి ఫలితాల్లో 98 శాతం సాధించి మండలంలోనే ప్రథమస్థానంలో ఉద్దండపురం హైస్కూల్ నిలిచిందన్నారు. తమ పిల్లలను పాఠశాలలో చేర్పిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శేఖర్, వెంకటేశ్వరరావు, నీలకంఠకుమార్, సూర్య విశ్వమ్మ, సీతాకుమారి, హరిత కుమారి తదితరులు పాల్గొన్నారు.

డ్రైవ్ చేపడుతున్న ఉపాధ్యాయులు

18 రకాల రేషన్ సరుకులు ఏవీ?

ప్రజాశక్తి -కోటవురట్ల: ఎన్నికల ముందు 18 రకాల నిత్యావసర వస్తువులు పంపిణీ చేస్తామని ప్రచారం చేసిన వైసిపి ఐదు సంవత్సరాలు కాలంలో బియ్యం, పంచదారతో సరి పెట్టిందని మండల టిడిపి అధ్యక్షులు జానకి శ్రీను విమర్శించారు. రేషన్‌కు ప్రత్యేకంగా వాహనాలు దండగంటూ పలు సంఘాల నాయకులు సైతం ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. కందిపప్పును ఆరు నెలల నుంచి సక్రమంగా పంపిణీ కాకపోవడంతో సామాన్యులు బహిరంగ మార్కెట్లో రూ.180 చెల్లించి కొనుక్కోవలసిన పరిస్థితి నెలకొందన్నారు. గోధుమ, రాగి పిండి ఎక్కడా కానరాలేదన్నారు.

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు సహకరించండి

ప్రజాశక్తి - ఆరిలోవ : జాతీయ బాల కార్మిక వ్యతిరేక దినం సందర్భంగా బాల వికాస్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం చినగదిలి మండల కార్యాలయం సమీపంలోని ప్రభుత్వ బాలికల వసతి గృహం ఆవరణలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సంస్థ వ్యవస్థాపక గౌరవ కార్యదర్శి నరవ ప్రకాశరావు మాట్లాడుతూ, కొవిడ్ తరువాత బాల కార్మికుల సంఖ్య పెరిగిందన్నారు. ఈ వ్యవస్థ నిర్మూలనకు అంతా కలిసి పనిచేయాలని, బాలలను కార్మికులుగా మార్చవద్దని, వారిని చదివించాలని కోరారు. చదువే బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు మార్గమని, విద్యాహక్కు చట్టం పూర్తి స్థాయిలో అమలుచేయాలని కోరారు. సంస్థ తరపున బాలలకు పుస్తకాలు అందజేశారు. సమావేశంలో సంస్థ సభ్యులు ఘట్ల బాబూరావు రెడ్డి హుస్సేన్, గృహం అధికారి ఎవి.సునీత, సిబ్బంది రమణమ్మ, సరస్వతి, మున్నిసా, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న నరవ ప్రకాశరావు

కళానగర్‌లో వైసిపి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి -మధురవాడ : భీమిలి నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, విశాఖ లోక్‌సభ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మిని గెలిపించాలని కోరుతూ జివిఎంసి 7వ వార్డు కళానగర్‌లో పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. గడప గడపకు వెళ్లి ప్రభుత్వం చేసిన సంక్షేమం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో 7వ వార్డు వైసిపి అధ్యక్షులు పోతిన శ్రీనివాసరావు, పిళ్లా కృష్ణమూర్తిపాత్రుడు, పిళ్లా సూరిబాబు, కుడితి రామారావు, వంకాయల మారుతి ప్రసాద్, జగుపిల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మండుతున్న ఎండలు

ప్రజాశక్తి-కోటవురట్ల:మండలంలో రోజురోజుకి భానుడు తన విశ్వరూపాన్ని ప్రదర్శిస్తున్నాడు. మే నెల సమీపిస్తున్న తరుణంలో దంచి కొడుతున్న ఎండలకు అన్ని వర్గాల ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ప్రధానంగా ఉపాధి కూలీలు ఎండ తీవ్రతను తట్టుకునేందుకు తెల్లవారు నాలుగు గంటలకే ఉపాధి పనులకు వెళుతున్నారు. ఉష్ణోగ్రతలు రోజు రోజుకి ఎక్కువ కావడంతో జనాలు ఇళ్ల నుంచి బయటకు వచ్చేందుకు బెంబేలెత్తి పోతున్నారు. ఎండ తీవ్రతకు తోడు ఉక్కపోతతో అల్లాడిపోతున్నారు.

-నిర్మానుష్యంగా రోడ్లు

-అల్లాడుతున్న జనం

ఉదయం 11 గంటలకే రోడ్లు నిర్మానుష్యంగా దర్శనమిస్తున్నాయి. చిరు వ్యాపారులు ఎండ వేడిమికి తట్టుకోలేక తీవ్ర అవస్థలు పడుతున్నారు.

ఎండలో రాకపోకలు సాగిస్తున్న మహిళలు

కెకె.రాజు గెలుపునకు కృషి

ప్రజాశక్తి-సీతమ్మధార : ఉత్తర నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కెకె.రాజు గెలుపునకు కృషిచేస్తామని ఇటీవల కాంగ్రెస్ నుంచి వైసిపిలో చేరిన గొంప గోవిందరాజు, కమలాకరరావు చెప్పారు. ఉత్తర నియోజకవర్గ వైసిపి కార్యాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ, రాజశేఖర్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా జగన్మోహన్‌రెడ్డి పాలిస్తున్నారని, ఆయన చేసిన అభివృద్ధి, సంక్షేమానికి ఆకర్షితులమై వైసిపిలో చేరామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉడా మాజీ చైర్మన్ రవిరాజు, జివి.రవిరాజు, గొంప శ్రీనివాస్ పాల్గొన్నారు.

నేడు పాయకరావుపేటకు సిఎం జగన్

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బుధవారం జిల్లాలోని పాయకరావుపేటకు రానున్నారు. మధ్యాహ్నం 1.15 గంటల నుంచి 2 గంటల వరకూ అక్కడ జరిగే మేమంతా సిద్ధం సభలో ఆయన ప్రసంగించనున్నారు. అనంతరం హెలీకాప్టర్‌లో బయల్దేరి ఏలూరులో జరిగే సభకు వెళ్లనున్నారు.

ఘనంగా డైట్ వార్షికోత్సవం

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక ప్రభుత్వ డైట్ వార్షికోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. రెండు బ్యాచ్‌లకు చెందిన చాత్రోపాధ్యాయులు పాల్గొన్న ఈ వార్షికోత్సవంలో ముఖ్య అతిథిగా డైట్ ప్రిన్సిపల్ ఎం.జ్యోతికుమారి హాజరై మాట్లాడారు. నేటి విద్యార్థులను, రేపటి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత మీపై ఉందని స్పష్టం చేశారు. ఉపాధ్యాయుల విధివిధానాలను వివరించారు. వైస్ ప్రిన్సిపల్ యు.మాణిక్యంనాయుడు మాట్లాడుతూ, ఉన్నతమైన లక్ష్య సాధనలో విజయవంతం కావాలన్నారు. ఈ సందర్భంగా అధ్యాపకులను ఛాత్రోపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు ఎల్ సుధాకర్, జిజిఎస్.నాగేశ్వరరావు, గొట్టేటి రవి, సోమయాజులు, ఎం.మహాలక్ష్మి, హరిణి, కార్యాలయం సూ పరింటెండెంట్ శిరీష తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

సభలో మాట్లాడుతున్న డైట్ ప్రిన్సిపల్ జ్యోతికుమారి

పదో తరగతిలో 'సన్‌ఫ్లవర్' ప్రతిభ

ప్రజాశక్తి -మధురవాడ : పదో తరగతి పరీక్ష ఫలితాల్లో సన్‌ఫ్లవర్ పాఠశాల ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు ప్రధానోపాధ్యాయులు మీనాకుమారి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మిదిలాపురి వుడాకాలనీలోని సన్‌ఫ్లవర్ సిల్వర్ జూబ్లీ స్కూల్లో చదివిన టి.గుణస్వీత వర్షిణి 600కు 593 మార్కులు సాధించిందని వివరించారు. ఈ సందర్భంగా ఆమెను ప్రధానోపాధ్యాయులు సన్మానించారు.

"మేడే" సందర్భంగా సిబ్బందికి, కార్మిక సోదరులకు, సోదరీమణులకు కార్మికదినోత్సవ శుభాకాంక్షలతో...
MAY day
బి.వి.ఎస్.నారాయణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
కె.ఎన్.భూషణం జిల్లా కార్యదర్శి
కె.ఎస్.రావు డిపో ప్రెసిడెంట్
ఎ.బి.రాజు డిపో సెక్రటరీ
ఎన్.కుమార్‌రాజు డిపో ట్రెజరర్
APPTD జై భీమ్ అసోసియేషన్, అనకాపల్లి

మేడే శుభాకాంక్షలు
శ్రమైక జీవన సౌందర్యానికి ప్రతీకగా నిలిచిన "మేడే" శుభసందర్భంగా కార్మిక సోదరులకు, సోదరీమణులకు కార్మికదినోత్సవ శుభాకాంక్షలతో...
MAY day
పి.సన్యాసిరావు
వెన్నెలపాలెం, పరవాడ మండలం

కార్మికదినోత్సవ శుభాకాంక్షలు
ఎం.భవాని కార్యదర్శి
మందా పరదేశి ఉపకార్యదర్శి
కె.నాగేశ్వరావు కోశాధికారి
కె.రామకృష్ణ 1వ మెంబరు
ఎం.వెంకటఅప్పారావు 2 మెంబరు
మందా రాము అధ్యక్షులు
అనకాపల్లి జిల్లా ముఠా వర్కర్స్ యూనియన్
బైపాస్‌రోడ్డు, అనకాపల్లి

శ్రమ జీవుల జీవన వికాసానికి నయవంచక పాలన పీడ విముక్తికి రండి కలిసి నడుద్దాం...
మేడే స్ఫూర్తితో ఉద్యమాలకు పునరంకితమవుదాం...
MAY day
జి.రంగబాబు అధ్యక్షులు
ఎ.శ్రీనివాసరావు సెక్రటరీ
జె.ఎన్.శాస్త్రి అధ్యక్షులు (రూరల్ యూనియన్)
ఎన్.కె. శాస్త్రి జాయింట్ సెక్రటరీ
ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ - అనకాపల్లి బేస్ యూనిట్

"మేడే" సందర్భంగా సిబ్బందికి, కార్మిక సోదరులకు, సోదరీమణులకు కార్మికదినోత్సవ శుభాకాంక్షలతో...
బోడి రాజు అధ్యక్షులు
ఒమ్మి కృష్ణ ఉపాధ్యక్షులు
రుత్తల అప్పలనాయుడు కార్యదర్శి
కర్రి కళ్యాణం కోశాధికారి
డైరెక్టర్లు : గోవింద, వరహాలు, జి.సత్తిబాబు, కొండబాబు, మజ్జి రాము
MAY day
జిల్లా పార్శిల్ ట్రాన్స్‌పోర్టు హమాలి వర్కర్స్ యూనియన్-అనకాపల్లి

మేడే శుభాకాంక్షలు
సమ సమాజ స్థాపక కోసం....
నవ సమాజ నిర్మాణం కోసం...
సమకాలీన సమస్యల పరిష్కారం కోసం...
మనమంతా చేతులు కలుపుదాం .
"మేడే" శుభాకాంక్షలతో..
1 MAY
జివియంసి ఇంజనీరింగ్ విభాగం జోన్-6

మేడే శుభాకాంక్షలు
శ్రమైక జీవన సౌందర్యానికి ప్రతీకగా నిలిచిన "మేడే" శుభసందర్భంగా కార్మిక సోదరులకు, సోదరీమణులకు కార్మికదినోత్సవ శుభాకాంక్షలతో...
కామిరెడ్డి ప్రసన్న MDM జిల్లా అధ్యక్షులు (సిఐటియు) వేములపూడి, నర్సీపట్నం
మర్రా నూకరత్నం అధ్యక్షులు
వేపారపు సత్యవతి కార్యదర్శి
కాఫీ కార్మిక సంఘం (సిఐటియు), నర్సీపట్నం

aiiea
ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్
విశాఖపట్నం, నర్సీపట్నం యూనిట్
SCZIEF

నర్సీపట్నం ముఠాకార్మిక సంఘం (సిఐటియు)

SWF UNION (APSRTC)
సిఐటియు అనుబంధం - నర్సీపట్నం డిపో

శ్రమ జీవుల జీవన వికాసానికి నయవంచక పాలన పీడ విముక్తికి రండి కలిసి నడుద్దాం...
మేడే స్ఫూర్తితో ఉద్యమాలకు పునరంకితమవుదాం...
MAY day
APSRTC
స్టాఫ్ & వర్కర్స్ ఫెడరేషన్
అనకాపల్లి డిపో కమిటీ

చమటోడ్చి దేశ సంపదను సృష్టిస్తున్న అఖిల భారత శ్రామిక జనావళికి మేడే హృదయపూర్వక శుభాకాంక్షలు
కేశవమఠం బిక్కిబాబు
Rtd. కండక్టర్, APSRTC Depo.
అనకాపల్లి

ప్రపంచ కార్మిక పర్వదినం మేడే
కార్మిక వర్గ పోరాటాలకు స్ఫూర్తి దినం మేడే
మేడే సందర్భంగా శుభాకాంక్షలు
MAY day
APSRTC
ప్రెసిడెంట్ : బి.నాగఅప్పారావు కార్యదర్శి : జి.వెంకట కుమార్
స్టేట్ ప్రెసిడెంట్ : పలకా సత్యనారాయణ
హైర్ బస్ వర్కర్స్ యూనియన్

ప్రపంచ కార్మికులారా ఏకంకండి. పోరాడితే పోయేదేమీ లేదు.
బానిస సంకెళ్ళు తప్ప కార్మికుల హక్కులను సాధించుకుందాం. కార్మికులకు, శ్రమజీవులకు, శ్రేయోభిలాషులకు, ఉద్యోగులకు, మేడే శుభాకాంక్షలు
వెంపరాల సోమేశ్వరరావు & నాగమణి
Rtd. ADC, APSRTC Depo
అనకాపల్లి

శ్రమైక జీవన సౌందర్యానికి ప్రతీకగా నిలిచిన "మేడే" సందర్భంగా సిబ్బందికి, కార్మిక సోదరులకు, సోదరీమణులకు కార్మికదినోత్సవ శుభాకాంక్షలతో...
MAY day
పెంటకోట సైదునాయుడు AOI అధ్యక్షులు,
వెన్నెల సన్యాసిరావు AOI కార్యదర్శి
కరణం మాణిక్యరావు AOI కోశాధికారి
AOI Union, LIC of India, అనకాపల్లి

జిల్లా ప్రజలకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు, తోటి సిబ్బందికి, మిత్రులకు, మేడే శుభాకాంక్షలు
కె.శాంతి అధ్యక్షురాలు
కె.పార్వతి ప్రధాన కార్యదర్శి
ఎం. సూర్యకళ కోశాధికారి
వి.సత్యవతి రాష్ట్ర కార్యదర్శి
కె.వరలక్ష్మి కార్యదర్శి
బి.రామలక్ష్మి కార్యదర్శి
కె.లక్ష్మి ఉపాధ్యక్షులు
ఎ.పి. ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు)
అనకాపల్లి జిల్లా.

MAY DAY
మా ఖాతాదారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
మేడే శుభాకాంక్షలు
ఓఆప్టెక్స్
జగదాంబ సెంటర్, విశాఖపట్నం
లక్ష్మీనరసింహా థియేటర్ ప్రక్కన,
104 ఏరియా
సంపన్నులకే కాదు సామాన్యులకు కూడా అద్భుతమైన వస్త్రాలు
అతి తక్కువ ధరలకు అందించడమే మా ధ్యేయం.

ప్రతి అక్షరం ప్రజల పక్షం
ప్రజాశక్తి
తెలుగు దినపత్రిక
Advt feature
మేడే ప్రత్యేక అనుబంధం

విశాఖపట్నం బుధవారం 1-5-2024 8 పేజీలు

శ్రమదోపిడీపై పెనుగర్జన మేడే

నేడు వాడవాడలా కార్మికుల వేడుకలు, జెండా ఆవిష్కరణలు

ప్రజాశక్తి- విశాఖపట్నం

మేడే... ఓ మహత్తర పోరాటం పురుడుపోసుకున్న రోజు. ఎనిమిది గంటల పనిదినం కోసం కార్మికులు రక్తం చిందించిన రోజు. కార్మికుల విజయానికి ప్రతీక ఈ రోజు. శ్రమజీవుల జయకేతనం సమున్నతంగా ఎగిరిందీ రోజు. అప్పటి సామ్రాజ్యవాదం మీద కార్మికవర్గం పోరాడి సాధించిన విజయానికి తీపిగురుతు ఈ రోజు. అమెరికా సామ్రాజ్యవాదానికి, జార్జి చక్రవర్తి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడి హక్కులు సాధించిన అమరవీరులకు లాల్‌సలాం అంటూ ప్రపంచ వ్యాప్తంగా మేడేను కార్మికలోకం ఘనంగా జరుపుకోవడం రివాజు. ఈ నేపథ్యంలో మేడే విశిష్టతను, మన ముందున్న కర్తవ్యాలను తెలుసుకుందాం.

కనీస హక్కులు, ఎనిమిది గంటల పనిదినం, సమానపనికి సమాన వేతనం కోసం కార్మికవర్గం పోరాడి విజయం సాధించిన మధుర గురుతు మేడే. అటువంటి విజయానికి ప్రస్తుత పాలకులు తూట్లు పొడుస్తున్నారు. పని దినాన్ని 8 నుంచి 12 గంటలకు మార్చడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. చట్టాలను కుదించి నాలుగు కోడ్స్‌గా విభజించి అమలుకు యత్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో కొత్త హక్కులను సాధించుకోవడం మాటెలా ఉన్నా ఉన్న హక్కులను కాపాడుకోవాలంటే కార్మికలోకం సంఘటితంగా పోరాడాలి. సరైన వేతనం కోసం, సాంఘిక సంక్షేమ కోసం, కార్మిక హక్కుల పరిరక్షణ, ఉపాధి, సామాజిక న్యాయం కోసం, మెరుగైన జీవన విధానం కోసం మేడే స్ఫూర్తితో కార్మికవర్గం పోరుబాటకు సిద్ధం కావడమే తక్షణ కర్తవ్యం.



ప్రపంచీకరణ, సరళీకృత ఆర్థిక విధానాలు, ప్రయివేటీకరణ పేరుతో నయా సామ్రాజ్యవాద శక్తులు కార్మికలోకానికి సరికొత్త సవాళ్లు విసురుతున్నాయి. నాటి కార్మిక లోకం త్యాగఫలితంగా సాధించుకున్న హక్కులకు తీవ్ర భంగం వాటిల్లుతోంది. ప్రభుత్వాలు ఒకటొకటిగా హక్కులను హరించివేస్తున్నాయి. ప్రపంచంలోని అన్ని దేశాలూ కార్మికుల మీద ముప్పేట దాడులను ఎక్కుపెడుతున్నాయి. ఎస్ఇజెడ్‌ల పేరిట బానిసత్వ పనిదినానికి నాంది పలుకుతున్నాయి. నాటి 16 గంటల, 12 గంటలు పనిదినానికి వ్యతిరేకంగా పోరుటాన్నెక్కిపెట్టి సాధించుకున్న ఎనిమిది గంటల పనిదినాన్ని తిరిగి 12 గంటలకు మార్చేందుకు ఇప్పటికే కుట్ర జరిగింది. కార్మిక చట్టాలను యాజమాన్యాల ప్రయోజనాల కనుగుణంగా సవరిస్తున్నారు. సంఘటిత శక్తిగా ఉంటే కార్మికలోకాన్ని ఎదుర్కొనలేమని భావించి అసంఘటిత రంగాన్ని ప్రోత్సహిస్తున్నారు. ప్రభుత్వ సంస్థలతో పాటు ప్రయివేటు సంస్థల్లో కూడా కాంట్రాక్టీకరణ, అవుట్ సోర్సింగ్ పెరుగుతోంది. ప్రభుత్వరంగ సంస్థలు, పరిశ్రమల్లో ఉద్యోగ నియామకాలకు ఎప్పుడో తిలోదకాలిచ్చేశారు. ఉద్యోగ విరమణ జరిగిన ఖాళీలకు భర్తీ చేయడం లేదు. కారుణ్య నియామకాల ఊసు ఎత్తకపోవడంతో మరణించిన ఉద్యోగుల కుటుంబాలు వీధినపడుతున్నాయి. నాలుగో తరగతి ఉద్యోగాలకు తిలోదకాలిస్తున్నారు. దీంతో అసంఘటితరంగ (మిగతా 5లో..)

నిజమైన నమ్మకానికి నిదర్శనం....
నాణ్యమైన సర్వీస్ కు ఆదర్శం....!
1st MAY
నాణ్యమైన వెహికల్స్ కి
కేర్ ఆఫ్ అడ్రస్ వీల్స్ మార్ట్
మే డే
శుభాకాంక్షలు
ఇప్పుడు మీ యొక్క 2 వీలర్ అమ్మకం మరియు కొనుగోలు మరింత సులభం.

5000+ Vehicles to Select | 135+ Branches
wheelsmart®
వీల్స్ మార్ట్
BUY | SELL | EXCHANGE | FINANCE | INSURANCE | SERVICE
స్పాట్ ఎక్స్చేంజి
స్పాట్ ఫైనాన్స్
స్పాట్ ఇన్సూరెన్స్
శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం | తుని | కాకినాడ | ఏలూరు | విజయవాడ | గుంటూరు | ఒంగోలు | నెల్లూరు | సూర్యాపేట | నల్గొండ | వరంగల్ | కరీంనగర్ | హైదరాబాద్

MAY DAY
మేడే
శుభాకాంక్షలు
శ్రమైక జీవన సౌందర్యానికి
ప్రతీకగా నిలిచిన
"మేడే" శుభసందర్భంగా
కార్మిక సోదరులకు, సోదరీమణులకు
కార్మికదినోత్సవ శుభాకాంక్షలతో...
SIRI VENKATESWARA
Developers Pvt.Ltd.
మీ నమ్మకమే మా ప్రతిరూపం
Member
NAREDCO
National Real Estate Development Council
An ISO 9001-2008 Certified Company
శంకరమఠం సీతమ్మధార గాజువాక
Ph : 0891-2757272 / 92466 67272

హక్కుల పరిరక్షణకు ఐక్యపోరాటం

కార్మిక, శ్రామికవర్గం ఎక్కువగా ఉండే ప్రాంతం గాజువాక. ఇక్కడ భవన నిర్మాణం, ఆటో ట్రాన్స్‌పోర్టు కంపెనీలోనూ, ఆటోనగర్‌లో పనిచేసే కార్మికులు, ముఠా, తోపుడుబళ్ళు, ఇంటి పనివాళ్లు, ఆశాలు, అంగన్వాడీ తదితర అసంఘటిత రంగ కార్మికులు జీవనం సాగిస్తున్నారు. వీరందరికీ కార్మిక దినోత్సవం, మేడే శుభాకాంక్షలు. పోరాడి సాధించుకున్న కార్మికుల చట్టాలను లేబర్‌కోడ్స్‌గా మార్చి, కార్పొరేట్ సంస్థలకు, యాజమాన్యాలకు అనుకూలంగా వ్యవహరిస్తున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ ప్రజా, కార్మిక విధానాలకు వ్యతిరేకంగా కార్మికులంతా సంఘటితంగా పోరాడుదాం.

ఎం.రాంబాబు, సిపిఎం గాజువాక జోన్ కార్యదర్శి

కార్మిక ప్రయోజనాలు కాపాడే ఉద్యమ పార్టీలను గెలిపించుకుందాం

దేశంలో సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్న వేళ జరుగుతున్న మేడే కార్మికులకు ఎంతో కీలకం. తమ ప్రయోజనాలను కాపాడే రాజకీయ పార్టీలేవో గుర్తించి గెలిపించుకునేందుకు కార్మికులకు ఇది మహదావకాశం. ఇదే మేడే సందర్భంగా తీసుకోవలసిన తక్షణ, తొలి కర్తవ్యం. ముఖ్యంగా కార్మికుల కష్టార్జితమైన పెన్షన్‌ను స్వాహా చేసే విధానాలకు వ్యతిరేకంగా, ఉద్యోగ భద్రత కోసం, కనీస వేతనాల కోసం అనేక సమ్మెలు నిర్వహించినప్పటికీ కేంద్రంలోని బిజెపి పాలకులు ఖాతరు చేయడం లేదు. కార్మిక హక్కులను కాలరాస్తూ, నాలుగు లేబర్ కోడ్స్‌ను కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చింది. ఇది అత్యంత ప్రమాదకరమైంది. విశాఖ స్టీల్ ప్లాంట్‌తో సహా, అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తోంది. ఇది కూడా ప్రమాదకరమైనదే. రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వం, కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ, కార్మికుల సమ్మెలను, నిరసనలను ఎప్పటికప్పుడు అడ్డుకుంటోంది. కార్మిక నాయకులను తరచూ గృహనిర్బంధాలు చేయడం, అక్రమంగా కేసులు బనాయించి, అరెస్టు చేయడం వంటి దుర్మార్గపు చర్యలకు పాల్పడుతోంది.కార్మిక వ్యతిరేక చర్యలను వ్యతిరేకించడంలోనూ, ప్రతిఘటించడంలో ప్రధాన ప్రతిపక్షం తెలుగుదేశం, దానికి మద్దతు ఇస్తున్న జనసేన పార్టీలు ఇప్పుడు నిస్సిగ్గుగా బిజెపితో చేతులు కలిపి ఎన్నికల బరిలో దిగాయి. దీనిని కార్మిక వర్గం గుర్తించాలి. కార్మిక ప్రయోజనాలను కాపాడే, సిపిఐ, సిపిఎం అభ్యర్థులను గెలిపించుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. కేంద్రంలో బిజెపి పాలన అంతం కావాలంటే, ఇండియా ఫోరమ్‌ను గెలిపించుకోవాలి.

– జిఎస్‌జె.అచ్యుతరావు, ఎఐటియుసి విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి

ఉక్కు రక్షణే ధ్యేయంగా పోరాటాలు

కార్మిక లోకానికి కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు. కార్మికులంతా పోరాడి సాధించుకున్న హక్కుల దినం మేడే. ప్రస్తుత కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటు వ్యక్తులు అమ్మాలని చూస్తోంది. మే డే స్ఫూర్తిగా విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకుందాం. ఐక్య పోరాటంతోనే విశాఖ ఉక్కును పరిరక్షించుకోగలం. ఎనిమిది గంటల పనిదినం కోసం నాడు పోరాడి సాధించుకున్న మేడే స్ఫూర్తితో నేడు విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు బిజెపిపై పోరాడుదాం. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకోవాల్సిన బాధ్యత మన ముందున్న తక్షణ ఆవశ్యం.

నీరుకొండ రామచంద్రరావు, అధ్యక్షులు, స్టీల్ ఐఎన్‌టియుసి

అసామాన్యులు


మార్క్స్


గెలీలియో


ఐన్‌స్టీన్

చాప్లిన్

కెరటం నా ఆదర్శం. అది పడినందుకు కాదు, పడినా లేచి నందుకు... ఈ మాటలు లక్ష్య సాధనకు గొప్ప ఉత్తేజాన్నిస్తాయి. జీవితంలో అసాధ్యాలంటూ ఏమీ ఉండవు, కేవలం కష్టసాధ్యాలు తప్ప. నా వల్ల ఏమవుతుంది? అనుకుంటే చరిత్ర గతిలో మనిషి ఇన్ని అద్భుతాలు ఆవిష్కరించగలిగేవాడా? సామాన్య మానవుడి నిరంతర అన్వేషణ, కృషి, పట్టుదల వల్లనే కదా ఈనాడు ఈ ప్రపంచం ఇలా ఉంది. ఎవరైనా పుట్టేటప్పుడు సామాన్యులుగానే పుడతారు. కానీ ఎదిగే కొద్దీ.. జీవితం ఒక్కో మలుపూ తిరిగే కొద్దీ.. కొంతమంది సామాన్యులు అసామాన్యులవుతారు. మహోన్నత శిఖరాలను అధిరోహిస్తారు. కానీ చాలామంది సామాన్యులుగానే మిగిలిపోతుంటారు. సాదాసీదాగా బతికేస్తుంటారు. ఎందుకని? ప్రతి మనిషీ తన జీవిత ప్రస్థానాన్ని ప్రారంభించేది జననం అన్న సిగ్నల్ పాయింట్ దగ్గరే! చేరుకునే గమ్యమూ, మరణం అనే డెడ్ ఎండ్ వరకే! ఇందులో తేడా ఏమీ లేదు. ఉన్న వ్యత్యాసమల్లా ప్రయాణంలోనే! మజిలీలు దాటి వెళ్లడంలోనే! ఎంచుకునే మార్గంలోనే! అవరోధాలు అధిగమించడంలోనే! సవాళ్లను ఎదిరించడంలోనే...! నా వల్ల ఏమవుతుంది? మేం చాలా పేదరికంలో మగ్గిపోతున్నాం, నాకు పెద్దగా చదువు లేదు, మేం పుట్టెడు కష్టాలతో ఉన్న సామాన్యులం. మేమేం సాధించగలం? అనుకుంటే నిజంగానే ఏమీ సాధించలేం. అసలు ఈ కష్టాలకు కారణాలేమిటో అన్వేషించాలి. వాటికి పరిష్కారం ఆలోచించాలి. అవకాశాలు వాటంతటవే రావు. వాటిని సృష్టించుకోవాలి. ఈ విశాల ప్రపంచంలో కష్టాలు మనకే ఉన్నాయా? ఆ మాటకొస్తే సగానికిపైగా ప్రపంచం నేడు కష్టాల్లోనే ఉంది. ప్రపంచంలోని మహామహులంతా ఈ కష్టాల సుడిగుండంలో చిక్కినవారే.

కమ్యూనిస్టు ప్రవక్త కారల్‌మార్క్స్ జీవితం పేదరికానికి ప్రతీక. తన కూతురు చనిపోతే దహన సంస్కారాలకు డబ్బుల్లేక ఒక రోజంతా ఆ శవాన్ని పక్క గదిలో ఉంచాడు. పస్తులున్నాడు. ఒక పూటైనా కాల్చుకోవడానికి రొట్టె లేనపుడు కూడా ముప్పూటలా నా పేగులు నన్ను కాల్చుకుతిన్నాయని చెప్పాడు. అయితేనేం ప్రపంచానికి మానవాళి విముక్తి సిద్ధాంతాన్ని అందించిన మహోన్నతుడిగా చరిత్రలో నిలిచాడు. నెల్సన్ మండేలా సుమారు 27 ఏళ్ళపాటు కాళ్లు కూడా పూర్తిగా చాచి పడుకోలేని చిన్న గదిలో జైలు జీవితాన్ని గడిపాడు. అతనికి తోటి మానవుల సాంగత్యం కూడా లేదు. పగటికి, రాత్రికి తేడా తెలిపే సూర్యరశ్మి కూడా ఆ గదిలోకి రాదు. అలాంటి కఠినమైన జైలు జీవితం కూడా ఆయన స్వాతంత్ర్య కాంక్షను అణచివేయలేకపోయింది. ఆ చీకటి చెర నుండే ఆయన దక్షిణాఫ్రికా స్వాతంత్ర్యానికి ఊపిరులూదాడు. నల్ల సూరీడయ్యాడు. గ్రీకు తత్వవేత్త సోక్రటీస్ గర్భ దారిద్ర్యాన్ని అనుభవించాడు. తన తాత్విక సిద్ధాంతాలతో ఎంత కీర్తి సంపాదించాడో అంతకు మించి తన నమ్మకాల కోసం మృత్యువునే స్వీకరించి నిలబడిన మహనీయుడుగా ప్రపంచానికి స్ఫూర్తినిచ్చాడు. థామస్ అల్వా ఎడిసన్ పుట్టినపుడు తల చాలా లావుగా, శరీరం చాలా పీలగా ఉంది. ఆయన బతికి బట్టకడతాడని కూడా ఎవరూ అనుకోలేదు. ఆయనకు చెవుడు కూడా. 12 ఏళ్ల వయస్సులో రైల్లో వార్తా పత్రికలు అమ్మేవాడు. అలాంటివాడు ఎలక్ట్రికల్ బల్బు, ఫోనోగ్రాఫ్ కనుగొన్న గొప్ప శాస్త్రవేత్తగా లోకానికి వెలుగై ధ్వనిస్తున్నాడు. కెంటుకీలోని ఓ చిన్న చెక్కగదిలో నివసించే నిరుపేద చెప్పులు కుట్టే కుటుంబంలో జన్మించాడు అబ్రహాం లింకన్. అమెరికాకు అధ్యక్షుడయ్యాడు. అంతర్యుద్ధంలో పోరాడి నల్లవాళ్లకు స్వాతంత్ర్యం తెచ్చిన మహనీయుడిగా నిలిచాడు.

ఇలా చెప్పుకుంటూ పోతే గెలీలియో, ఐన్‌స్టీన్, చార్లెస్ డార్విన్, న్యూటన్, కోపర్నికస్, చార్లీ చాప్లిన్, మార్టిన్ లూథర్‌కింగ్, మావో లాంటి మహా మహులెందరో చరిత్రలో మనకు కనిపిస్తారు. వారంతా మనలాంటి సామాన్యులే! అష్టకష్టాలు పడ్డవారే. వారి కష్టాలు సామాన్యమైనవి కావు. మరి వాటికి తలొగ్గి ఉంటే చరిత్రలో వారికి ఈ స్థానం ఉండేది కాదు. అవరోధాలు, అనారోగ్యాలు, కష్టాలు, నష్టాలు, సమస్యలు, సంక్షోభాలు ఇలా జీవితంలో ఎన్నైనా ఉండొచ్చు. వాటిని ఎదిరించి నిలబడటమే ఉత్తమ మనిషి లక్షణం. ఎదిరించిన వాడికే గెలిచే అవకాశాలుంటాయి. ఈ సత్యాన్ని తెలుసుకున్నారు కనుకనే వారంతా విజేతలయ్యారు. వారెప్పుడూ ఓటమిని శాశ్వతమని భావించలేదు. గెలుపు అనేది ఓ నిరంతర ప్రక్రియ అని కనుగొన్నారు. స్పష్టమైన లక్ష్యంతో ఒక్కో మెట్టూ ఎక్కుతూ ఉన్నత శిఖరాలకెదిగారు. జీవితంలో అద్భుత విజయాలను సొంతం చేసుకున్న అనేకమంది మహనీయుల ప్రధాన పెట్టుబడి ఆత్మవిశ్వాసం మాత్రమే. కళ్లు తెరిస్తేనే చీకటిలోనైనా అంతో ఇంతో చూడగలం. కానీ కళ్లు మూసుకుంటే వెలుతురులో కూడా చూడలేం. సహనంతో సామర్థ్యాలను ఎప్పటికప్పుడు పెంచుకుంటూ ముందుకు సాగితే ఎవరికైనా విజయం ఖాయం. చరిత్రలో చిరస్థాయిగా నిలిచినవారంతా చేసిందదే! మనం చేయాల్సింది అదే!!

శ్రమదోపిడీతో వ్యాపార సంస్థలకు

ఏడాదికి రూ.2.7 లక్షల కోట్లు : ఐఎల్‌ఒ

న్యూఢిల్లీ : నిర్బంధ కార్మికుల శ్రమ దోపిడీ ద్వారా వివిధ వ్యాపార సంస్థలు ఏడాదికి 36 బిలియన్ డాలర్ల (రూ.2.7 లక్షల కోట్లు) అక్రమ లాభాలను ఆర్జిస్తున్నాయని అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్‌ఒ) జెనీవాలో ఒక నివేదికను విడుదల చేసింది. 2014 నుండి ఈ అక్రమ లాభాలు 37 శాతం పెరిగాయని నివేదిక స్పష్టం చేసింది. ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణితో ఏటా నిర్బంధ కార్మికుల సంఖ్య పెరుగుతోందని, మరోవైపు శ్రమ దోపిడీ ద్వారా వ్యాపార సంస్థల లాభాలు కూడా అధికమవుతున్నాయని పేర్కొంది. 2021లో 27.6 మిలియన్ల మంది నిర్బంధపు కార్మికులుగా మారారని నివేదిక పేర్కొంది. అంటే 2016 -2021 మధ్య నిర్బంధ కార్మికుల సంఖ్య 2.7 మిలియన్లు పెరిగిందని తెలిపింది. 'ప్రాఫిట్స్ అండ్ ప్రాపర్టీ : ది ఎకనామిక్స్ ఆఫ్ ఫోర్స్‌డ్ లేబర్' పేరుతో భారత్‌తో పాటు సౌదీ అరేబియా, ఖతార్ దేశాలలోని కార్మికులపై ఈ సర్వే చేపట్టింది. మానవ అక్రమ రవాణాదారులు, నేరస్థులు బాధితుడి నుండి 10 వేల డాలర్లు సంపాదిస్తున్నారని అంచనా వేసింది. దశాబ్దం క్రితం ఈ సంపాదన (అప్పటి ద్రవ్యోల్బణంతో సరిపోలిస్తే) 8,269 డాలర్లుగా ఉండేదని తెలిపింది. నిర్బంధ కార్మికుల నుండి వచ్చే మొత్తం వార్షిక అక్రమ లాభాలు యూరప్, మధ్య ఆసియా దేశాల్లోనే (84 బిలియన్ డాలర్లు) అధికంగా ఉందని నివేదిక తెలిపింది. ఆసియా, పసిఫిక్ దేశాల్లో 62 బిలియన్ డాలర్లు, అమెరికాలో 52 బిలియన్ డాలర్లు, ఆఫ్రికా 20 బిలియన్ డాలర్లు, అరేబియా దేశాల్లో 18 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు పేర్కొంది.

కష్టజీవుల స్వేదంపై ప్రసరించిన మేడే

కష్టజీవుల స్వేదంపై ప్రసరించిన
ఎర్రని సూర్యకిరణం మేడే
ఎండిన జీవితం
చెమట చారికలతో మిగిలిన దేహంతో
నిరాశా ఆకాశాన్ని నింపుకున్న
కార్మికలోకానికి మేడే వెలుగై
హక్కుల రెక్కలను అందించింది

కార్మికుల స్వేదం మరిగి మరిగి
కరిగి కరిగి ఆకాశం నిండా ఎగిరి
సూర్యుడై వెలిగింది
మేడే రోజై వికసించింది
ఒళ్ళు హూనమై బతుకు భారమైన
శ్రమజీవుల కళ్ళల్లో మెరుపై ఎగిరింది
చెమట చుక్కలకు విలువను పెంచి
విశ్వమంతా ఎగిరింది
ఐక్యంగా పోరుసల్పితే ఆకాశమే హద్దని
కార్మికుల గుండె ధైర్యమైంది
ఉద్యమాల మార్గాన్ని నేర్పింది
మనిషిని మనిషి చేసే దోపిడీపై
నిరసన కేతనమై ఎగిసింది
శ్రామికుడి చేతికి గొప్ప ఆయుధమై నిలిచింది

స్వార్థపు శక్తుల
దోపిడి నక్కల
ఆటలు ఇక సాగవని
అరుణ కంఠమై పోరెత్తింది
ఎగిరింది ఎర్రజెండాగా
అవని నిండా
ఆకాశమంతా

నీ శ్రమ ఫలితంలో కార్మికుడా!
తొలి ఫలం నీదేనంటూ నినదించింది
అవని అంతా అరుణ నినాదమై
హోరెత్తింది మేడే మేడే మేడే

ప్రపంచ కార్మికులంతా ఒకటేనంటూ
ఐక్యతా కేతనమై ఎగిరింది
మానవత్వానికే మహోన్నత సంకేతమైంది
అవని అంతా రెపరెపలాడుతూ
ఎగురుతుంది అదిగో ఎర్రెర్రని మేడే జెండా!
ఎప్పటికీ ఎగురుతూనే ఉంటుంది మన జెండా!

– వొరప్రసాద్

రాజ్యాంగ వ్యతిరేక శక్తుల ఓటమే మేడే కర్తవ్యం

- కె.ఎస్.లక్ష్మణరావు
శాసన మండలి సభ్యులు

2024 మేడే నాటికి దేశంలో 18వ సాధారణ ఎన్నికలు జరుగుతున్నాయి. ఇప్పటికే 2 దశల ఎన్నికలు పూర్తయ్యాయి. ఈ ఎన్నికల్లో భారతదేశ కార్మిక, శ్రామిక వర్గం కీలకమైన బాధ్యతను నిర్వహించాల్సిన అవసరం ఏర్పడింది. గత దశాబ్ద కాలంగా దేశాన్ని పరిపాలిస్తున్న నరేంద్రమోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగంపై, రాజ్యాంగ మౌలిక స్వరూపంపై, రాజ్యాంగ వ్యవస్థపై దాడి చేసింది. ఆర్థిక రంగంలో పెద్దఎత్తున ప్రైవేటీకరణ చేస్తూ కార్మిక హక్కులను కాలరాసింది. ప్రజలలో మత పరమైన విభజన తేవడానికి మతతత్వాన్ని రెచ్చగొట్టే కార్యక్రమాలను చేపట్టింది. నిరంకుశ విధానాలను అవలంభిస్తూ పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేస్తున్నది. 18వ లోక్‌సభ ఎన్నికల్లో 400 సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మార్చి వేస్తామని, లౌకిక వాదాన్ని తొలగిస్తామని బిజెపి ఎంపీలు బాహాటంగా ప్రకటిస్తున్నారు. ఇటీవల ప్రధానమంత్రి ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ 'గత పదేళ్లుగా చూసినది ట్రైలర్ మాత్రమే, రాబోయే ఐదేళ్లలో అసలు సినిమా చూపిస్తాం' అనడం గమనార్హం. ఈ అంశాలను దేశవ్యాపితంగా కార్మికులు, ఉద్యోగులు గమనించాల్సిన అవసరం ఉంది.

రాజ్యాంగ మౌలికాంశాలపై దాడి

గత పదేళ్లుగా భారత రాజ్యాంగ మౌలిక స్వరూపంలో గల ఫెడరలిజం, లౌకికవాదం, స్వతంత్ర న్యాయవ్యవస్థ, పార్లమెంటరీ ప్రజాస్వామ్య సూత్రాలపై మోడీ ప్రభుత్వం దాడి చేసింది. రాష్ట్రాల హక్కులను హరించింది. జిఎస్‌టి ద్వారా రాష్ట్రాలకు 3 లక్షల కోట్లు నష్టం చేసింది. పెద్ద నోట్లు రద్దు చేసింది. ఫెడరలిజానికి వ్యతిరేకంగా రాష్ట్ర జాబితాలోని అంశాలపై చట్టాలు చేసింది. మోడీ ప్రభుత్వం చేసిన 3 వ్యవసాయ చట్టాలు రాజ్యాంగ విరుద్ధం. లక్షలాది మంది రైతుల ఆందోళన తరువాత ఈ చట్టాలను ఉపసంహరించుకున్నది. రాష్ట్రాలతో సంప్రదించకుండానే నూతన జాతీయ విద్యావిధానం -2020 ప్రకటించింది. 2029లో జమిలి ఎన్నికలు ప్రవేశ పెట్టడానికి మాజీ రాష్ట్రపతి రామనాథ్ కోవింద అధ్యక్షతన కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ 2029 నాటికి రాజ్యాంగ సవరణ చేసి జమిలి ఎన్నికలు ప్రవేశపెట్టాలని సిఫార్సు చేసింది. ఫెడరలిజంలో భిన్నమైన రాజకీయ పార్టీలు కేంద్రం, రాష్ట్రాల్లో అధికారంలో ఉండవచ్చు. కానీ మోడీ ప్రభుత్వం రాష్ట్రాలలో తమకు నచ్చని ప్రభుత్వాలను కూలదోయడానికి అప్రజాస్వామిక చర్యలు చేపట్టింది. ఢిల్లీ, జార్ఖండ్ ముఖ్యమంత్రులను అరెస్ట్ చేసి జైలులో ఉంచడమే దీనికి ఉదాహరణ. తమిళనాడు, కేరళ, కర్నాటక ప్రభుత్వాలను గవర్నర్ల ద్వారా ఇబ్బందులకు గురిచేస్తున్నది. జాతీయ ఎన్నికల కమిషన్‌లో తమకు నచ్చిన వారిని నియమించే విధంగా రాజ్యాంగ సవరణలు చేసింది. దీని వలన ఎన్నికల కమిషన్ స్వతంత్రంగా పని చేయడం లేదు. కొలీజియం ద్వారా జరిగే సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తుల నియామకాలలో జోక్యం చేసుకుని న్యాయవ్యవస్థపై తీవ్ర ఒత్తిడి తెస్తున్నది.

ఆర్థిక రంగం - కార్మిక హక్కులు

ఆర్థిక రంగంలో పెద్దఎత్తున ప్రైవేటీకరణ చేపట్టింది. లాభాలతో నడుస్తున్న పరిశ్రమలను కూడా ప్రైవేటీకరిస్తామని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. విశాఖపట్నం ఉక్కు కర్మాగారం ఎన్నో త్యాగాలతో ఏర్పడింది. 32 మంది ఈ కర్మాగారం కోసం ప్రాణ త్యాగం చేశారు. ఇప్పుడు ఈ కర్మాగారాన్ని ప్రైవేటీకరిస్తున్నారు. 'క్రోనీ క్యాపిటలిజం' విధానాల ద్వారా గౌతమ్ అదాని, అంబానీ వంటి పారిశ్రామికవేత్తలకు పూర్తి లబ్ధి చేకూర్చారు. పెద్ద పారిశ్రామిక కంపెనీలకు రూ.15 లక్షల కోట్లు రాయితీలు ఇచ్చారు. ఉపాధి, ఉద్యోగాల కల్పనలో మోడీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. దేశంలో కార్మికవర్గం అనేక చారిత్రక పోరాటాలు చేసి హక్కులను, కార్మిక చట్టాలను సాధించుకున్నది. ఇప్పుడు మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్‌కోడ్‌లు ప్రవేశపెట్టి కార్మికులకు తీవ్ర అన్యాయం చేసింది. ఉద్యోగులకు, కార్మికులకు పెన్షన్ లేకుండా చేసిన 2004 జాతీయ పెన్షన్ పథకం, సిపిఎస్ పథకం రద్దు చేయాలని దేశవ్యాపితంగా కోరుతున్నా కేంద్రం స్పందించలేదు. ఇప్పటికే రాజస్థాన్, పంజాబ్, చత్తీస్‌ఘడ్, హిమాచల్‌ప్రదేశ్ వంటి రాష్ట్రాలు సిపిఎస్ విధానాన్ని రద్దు చేశాయి. కార్మికులు, ఉద్యోగులు గతంలో ఢిల్లీలో జంతరమంతర్ వద్ద అనేక ఆందోళనలు చేశారు. గత ఐదేళ్లుగా ఆందోళనలను నిరంకుశంగా అణిచి వేస్తున్నది.

మతతత్వం ధోరణులు

భారత రాజ్యాంగం లౌకిక విధానాన్ని, మత స్వేచ్ఛను ఇచ్చింది. భిన్నమతాలు గల భారతదేశంలో ప్రజలు లౌకికవాదం, మతసామరస్యంతో జీవించాలని రాజ్యాంగం చెప్పింది. కానీ బిజెపి ప్రభుత్వం సంఘపరివార్ సిద్ధాంతుల ఆధారంగా దేశంలో హిందుత్వ, మతతత్వ విధానాలు అనుసరిస్తున్నది. హిందువులు - ముస్లిముల మధ్య మతపరమైన విద్వేషాలు రెచ్చగొడుతున్నది. ప్రధాన మంత్రి స్వయంగా ఎన్నికల సభల్లో ద్వేష పూరితమైన ప్రసంగాలు చేశారు. జమ్మూకాశ్మీర్ రాష్ట్రానికి 370వ నిబంధన రద్దు చేసి, రాష్ట్ర ప్రతిపత్తి కూడా లేకుండా చేశారు. గోరక్షక దళాల పేరుతో మైనారిటీలు, దళితులపై అనేక చోట్ల దాడులు చేశారు. మార్చి 11న సిఎఎ చట్టం- పౌరసత్వ సవరణ చట్టం అమలుకు నోటిఫికేషన్, విధి విధానాలు విడుదల చేశారు. ఈ చట్టానికి వ్యతిరేకంగా దేశ వ్యాపితంగా తీవ్రమైన ఆందోళనలు జరిగాయి. ముస్లిం మైనారిటీలు సిఎఎ, ఎన్‌పిఆర్‌ల పట్ల భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల హోం మంత్రి అమిత్‌షా ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామని బహాటంగా ప్రకటించారు. రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులలో 29, 30 నిబంధనలు మైనార్టీల భాష, విద్యా, సంస్కృతి అభివృద్ధికి అనేక హక్కులు ఉన్నాయి. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇప్పుడు ఆ హక్కులన్నింటినీ రద్దు చేస్తున్నది. రాబోయే కాలంలో 'ఏకపౌరస్మృతి' ప్రవేశ పెట్టాలని ప్రయత్నిస్తున్నది. భారత దేశంలో బిజెపి ఆధ్వర్యంలో పెరుగుతున్న మతతత్వ ధోరణులు జాతీయ సమైక్యతకు, ప్రజల సమైక్యతకు, ముఖ్యంగా కార్మిక సమైక్యతకు ప్రమాదకరం.

ప్రమాదంలో ప్రజాస్వామ్యం

భారత దేశ మౌలిక లక్షణమైన పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉంది. కేంద్ర ప్రభుత్వం పార్లమెంటరీ సాంప్రదాయాలను పాటించడం లేదు. ప్రధాన మంత్రి పార్లమెంట్ సమావేశాలకు హాజరు కావడం లేదు. బిల్లులను చర్చలేకుండానే మూజువాణి ఓటుతో ఆమోదిస్తున్నారు. బిల్లులను స్టాండింగ్ కమిటీలు, సెలక్ట్ కమిటీలకు పంపే సంప్రదదాయాలను వదిలివేశారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలైన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, సిబిఐ, ఇన్‌కంటాక్స్, ఎన్ఐఏ మొదలైన వాటి ద్వారా తమకు నచ్చని వారిని, మాటవినని వారిని వేధిస్తున్నారు. రాజ్యాంగం ఇచ్చిన 'భావ ప్రకటనా స్వేచ్ఛ' ను హరిస్తున్నారు. బిల్కిస్ బానో కేసులో కోర్టులో నిందితులను కాపాడటానికి ఎన్నో ప్రయత్నాలు చేశారు. అదే సమయంలో ప్రొఫెసర్ సాయిబాబా, వరవరరావు మొదలైన వారికి బెయిల్ రాకుండా చేశారు.

మేడే కర్తవ్యం

ఈ మేడే సందర్భంగా కార్మికవర్గంపై ప్రత్యేక బాధ్యతతో తమ కర్తవ్యాన్ని నిర్వహించాలి. 3వ సారి ప్రధానమంత్రి కావాలని తహతహలాడుతున్న నరేంద్రమోడీని, బిజెపిని, మతతత్వ శక్తులను ఓడించాలి. దేశ వ్యాపితంగా జరుగుతున్న ఎన్నికల్లో బిజెపిని, ఎన్‌డిఎ కూటమిని ఓడించాలి. లౌకిక, ప్రజాస్వామ్య శక్తులను గెలిపించుకోవాలి. దీని కోసం 'ఇండియా' వేదిక అభ్యర్థులను గెలిపించుకోవడానికి కార్మికవర్గం ప్రత్యేకమైన కృషి జరపాలి. రాజ్యాంగాన్ని, రాజ్యాంగ వ్యవస్థలను కాపాడుకోవడానికి, లౌకికవాదం, ఫెడరలిజం సంరక్షించుకోవడానికి, ప్రజాస్వామ్యాన్ని కొనసాగించుకోవడానికి ఈ ఎన్నికలల్లో కార్మికవర్గం చైతన్యవంతమైన పాత్ర నిర్వహించాలి.

మేడే స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక శక్తులను ఓడిద్దాం

మే డే అమరవీరుల ప్రాణత్యాగాల స్ఫూర్తితో కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై పోరాడుదాం. ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ, లేబర్ కోర్స్ రద్దు,కనీస వేతనాలు అమలు, ఉద్యోగ భద్రత,కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు సమాన పనికి సమానవేతనం, రెగ్యులరైజేషన్, వివిధ ప్రభుత్వ స్కీములలో పనిచేస్తున్న ఆశ, అంగనవాడీ, మధ్యాహ్నం భోజనం పథకం, విఒఎలు, తదితర కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం కోసం పెద్ద ఎత్తున పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ అధికారంలో ఉన్న బిజెపి,వైసిపి ప్రభుత్వాలు కార్మిక హక్కులను కాలరాస్తూ కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేస్తున్నాయి. అశేష త్యాగాలతో సాధించుకున్నటు వంటి ప్రభుత్వ రంగాన్ని నేడు బిజెపి ప్రభుత్వం అమ్మేస్తాం లేదా మూసేస్తామని సిగ్గు లేకుండా ప్రకటిస్తోంది. బ్రిటిష్ కాలం నాటి నుండే ఉన్న కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్‌గా మార్పు చేసింది. ఈ చట్టాలు అమలు జరిగితే కార్మికులు సంఘం పెట్టుకునే హక్కు, ఉమ్మడి బేరసారాలాడే హక్కు, సమ్మె చేసే హక్కు లాంటివి హరించబడతాయి. కార్మికులను కట్టు బానిసలుగా తయారు చేస్తున్నారు. గత 15 సంవత్సరాల నుండి షెడ్యూల్డ్ పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాల జిఓను సవరించలేదు. అతి తక్కువ వేతనాలతో వీరందరూ పనిచేస్తున్నారు. తక్షణమే షెడ్యూల్డ్ పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలకు తక్కువ లేకుండా నిర్ణయించి అమలు చేయాలి. సంవత్సరాల తరబడి అసంఘటిత రంగంలో పనిచేస్తున్న ఆటో, ముఠా, భవన నిర్మాణం, తోపుడు బళ్ళు కార్మికులకు ఏ విధమైన కార్మిక చట్టాలు అమలు కావడం లేదు. స్కీం వర్కర్స్‌తో వెట్టిచాకిరీ చేయించుకుంటున్నారే తప్ప,వారికి కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించడం లేదు. అందుకే యావత్తు కార్మికవర్గం మేడే పోరాటస్ఫూర్తితో కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని, రాష్ట్రంలో బిజెపితో అంటకాగుతున్న తెలుగుదేశం, జనసేన పార్టీలను, బిజెపికి పరోక్షంగా మద్దతు ఇస్తున్న వైసిపిని ఈ ఎన్నికలలో ఓడించడం ద్వారా కార్మిక వ్యతిరేక విధానాలకు అడ్డుకట్ట వేయగలం. ఈ కర్తవ్యాన్ని కార్మిక వర్గం చైతన్యయుతంగా అమలు చేయాలి.

- ఆర్‌కెఎస్‌వి కుమార్,
సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి

దీనావస్థలో కార్మికుల బతుకులు

అనకాపల్లి జిల్లా పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్నా, ఇక్కడి కార్మికుల బతుకుల్లో మార్పు లేదు. జిల్లాలో అసంఘటిత కార్మికుల పరిస్థితి దుర్భరంగా ఉంది. భవనిర్మాణ కార్మికులను కరోనా చావు దెబ్బ కొట్టింది. ఇప్పటివరకు భవనిర్మాణ కార్మికుల కుటుంబాలు పనులు లేక రోడ్డున పడ్డాయి. మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టు, ప్రభుత్వం సంక్షేమ బోర్డు ద్వారా ఇవ్వాల్సినటువంటి పథకాలను ఎత్తివేసింది. పనులు లేక భవన నిర్మాణ కార్మికులు అప్పుల పాలయ్యారు. ఆటో కార్మికులు పెరిగిన పెట్రోల్ డీజిల్ ధరలతో కుంగిపోయారు. లైసెన్స్ ఫీజులు బాగా పెరిగాయి. రవాణా అధికారులు, పోలీసులు వేధింపులు నిత్యకృత్యంగా మారాయి. ముఠా కార్మికుల పనిదినాలు తగ్గిపోయాయి. షెడ్యూల్ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులు పెద్ద ఎత్తున పనులు కోల్పోయారు. అనకాపల్లి జిల్లాలో గ్రామీణ మహిళకు ఉపాధిగా ఉన్న జీడిపిక్కలు పరిశ్రమలు మూతపడ్డాయి. దాదాపు 7,000 మంది మహిళలు ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డారు. పౌల్ట్రీస్, హేచరీస్ పరిస్థితి కూడా అదే విధంగా ఉంది. షెడ్యూల్ ప్రాంతంలో గత పది సంవత్సరాలుగా కనీస వేతనాలు సవరించలేదు. షాపులు, హాస్పిటల్స్, ప్రైవేట్ విద్యాలయాలు, షాపింగ్ మాల్స్, హోటల్స్, లాడ్జీల్లో పనిచేసే కార్మికులకు యాజమాన్యాలు అతి తక్కువ వేతనాలు ఇచ్చి పెట్టిచాకిరి చేయించుకుంటున్నారు. 8 గంటల పని విధానం ఎక్కడ అమలు కావడం లేదు. ఉదయం తొమ్మిది నుంచి రాత్రి 9:00 వరకు పని చేయాల్సిందే. షాపుల్లో, షాపింగ్ మాల్స్‌లో పనిచేసే మహిళా కార్మికులు కనీసం కూర్చోడానికి కూడా వీల్లేదు. పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యాలు లేవు కార్మిక చట్టాల అమలు కావు. అమలు చేసిన అధికారులు యజమానులతో కుమ్మక్కైపోయారు. తుమ్మితే ఊడిపోయేలాగా వీరి ఉద్యోగాలు ఉన్నాయి. జీతం పెంచమని అడిగితే ఉద్యోగాలు మాన్పించి ఇంటికి పంపించేస్తున్నారు. ఇటీవల కాలంలో ప్రమాదాల బారిన పడి కార్మికులు చనిపోతున్న ఘటనలు ఎక్కువయ్యాయి. ముఖ్యంగా ఫార్మాసిటీల్లో జరిగే ప్రమాదాలతో పలువురి కార్మికులు ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. యాజమాన్యాల లాభాలు చూసుకుంటూనే తప్ప, భద్రత ప్రమాణాలు పాటించడం లేదు. ఏ క్షణాన ఏం జరుగుతుందో తెలియని దౌర్భాగ్య పరిస్థితుల్లో కార్మికులు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని పని చేయాల్సిన పరిస్థితిఉంది.పరిశ్రమల్లో కార్మిక సంఘాలు పెట్టుకునేందుకు అన్నీ ఆంక్షలే. ఇదేమని అడిగితే ఉద్యోగాలు నుంచి తొలగిస్తున్నారు. ఫార్మా కంపెనీలో ఐదేళ్లు దాటితే గ్రాట్యూటీ చెల్లించాల్సి వస్తుందని కార్మికులను పనిలో నుంచి తీసేస్తున్న ఘటన కూడా జరుగుతున్నాయి. బ్రాండిక్స్ పరిశ్రమల విషవాయువులు విడుదలై మహిళా కార్మికులు వందలాదిమంది కుప్పకూలిపోతే నేటికీ విచారణ జరపలేదు. గ్రీన్ ట్రిబ్యునల్ కోర్ట్ జోక్యం చేసుకొని కార్మికుల నష్టపరిహారం చెల్లించాలని ఆదేశించినా, యజమాన్యం నేటికీ చెల్లించలేదు. జిల్లాలో ఇటీవల కాలంలో కొత్తగా పరిశ్రమలు వచ్చిన దాఖలాలు లేవు. ఉన్న పరిశ్రమలు కూడా మూతపడ్డాయి. ఫెర్రోఎల్లాయిస్ పరిశ్రమల్లో ఇప్పటికీ సంక్షోభంలో కొనసాగుతూనే ఉంది.

- జి.కోటేశ్వరరావు, సిఐటియు అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి

కార్మికదినోత్సవ శుభాకాంక్షలు
KRISHNA MATERNITY & NURSING HOME
LAPAROSCOPIC CENTER
NABH ACCREDITED HOSPITAL
ISO 9001 Certified Hospital
Qualified Gynaecologists and Paediatrician available round the clock
Having tie-up with all major Health Insurance Companies and TPA's.
In Service of people Since 1985.
D.No. 45-5-53, Railway New Colony, Visakhapatnam-16
Cell : 0891-2720769, 2735571
Dr. K. KAMALA, MBBS

మేడే స్ఫూర్తితో..

స్టీల్‌ప్లాంట్‌ను, కార్మికచట్టాలను రక్షించుకుందాం

బిజెపి, టిడిపి, వైసిపిలను ఓడిద్దాం - సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఎం.జగ్గునాయుడు

ప్రజాశక్తి - గాజువాక : 'విశాఖ పారిశ్రామిక నగరంలోని చిన్న, మధ్య తరహా, భారీ కర్మాగారాలు, ప్రభుత్వ రంగ పరిశ్రమల్లో లక్షలాది మందితో కూడిన కార్మికవర్గం పనిచేస్తోంది. కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రైవేటీకరణ విధానాలు, కార్మిక చట్టాల్లో మార్పులపై ఇక్కడి కార్మికవర్గం ఇప్పటికే ఎన్నో పోరాటాలు చేపట్టింది. భవిష్యత్తులో మేడే స్ఫూర్తితో మరిన్ని ఉద్యమాలకు సిద్ధం కావాలి. కార్మికులకు తీవ్ర ద్రోహం చేసిన బిజెపిని, దాని పొత్తు, తొత్తు పార్టీలైన టిడిపి, వైసిపిలను ఈ ఎన్నికల్లో ఓడించాలి. స్టీల్‌ప్లాంట్‌ను, కార్మిక చట్టాలను రక్షించుకోవాలి' అని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఎం.జగ్గునాయుడు అన్నారు. 'ప్రజాశక్తి' మేడే ప్రత్యేక సంచికకు ఆయన ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే..

కార్మికులపై పాలక వర్గాల దాడి

'శ్రమ జీవే జగతికి మూలం'... అన్నది జగమెరిగిన సత్యం. సంపద సృష్టికి మూలం కార్మికులు, శ్రామికులు. వీరు బాగుంటేనే దేశం సుభిక్షంగా ఉంటుంది. కానీ దీనికి పూర్తి విరుద్ధంగా బిజెపి విధానం, పరిపాలన కొనసాగుతోంది. సంపద సృష్టికర్తలు పారిశ్రామికవేత్తలు, కార్పొరేట్లు అంటూ బిజెపి పాలకులు కీర్తిస్తున్నారు. దీంతో కార్మిక చట్టాలపై దాడిని ఎక్కుపెట్టారు. బ్రిటిష్ కాలం నుంచీ దేశ కార్మికవర్గం అశేష త్యాగాలు, ఉద్యమాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను చాపచుట్టేసి 4 లేబర్ కోడ్స్‌గా మోడీ మార్చేశాడు. కార్మికులకు హక్కుల్లేకుండా చేసి పారిశ్రామిక అధిపతులు, కార్పొరేట్ల కాలకింద బానిసల్లాగ కార్మికులను చేసే చర్య ఇది. ఈ నేపథ్యంలో దేశ వ్యాపితంగా కార్మికవర్గం సమ్మెలు, హర్తాళ్లు, బంద్‌లు చేపడుతూ నిరసనలు తెలియజేస్తోంది.

విశాఖలోని స్టీల్‌ప్లాంట్‌ను వంద శాతం స్ట్రాటజిక్ సేల్ పేరుతో అమ్మేసే కుట్రపూరిత విధానాన్ని మోడీ సర్కారు తీసుకుంది. ప్లాంట్ ప్రైవేటీకరణ చర్యలను వ్యతిరేకిస్తూ ఉక్కు కార్మికవర్గం, ప్రజానీకం 1170 రోజులుగా దీక్షలు, ఆందోళనలు చేపడుతూ వస్తున్నారు. లక్షల కుటుంబాలు ఆధారపడే స్టీల్‌ప్లాంట్‌ను రక్షించుకోడానికి ఎలాంటి పోరాటానికైనా సిఐటియు వెనుకాడదు.

ప్రభుత్వ రంగం నాడు - నేడు

దేశ ఆర్థిక వ్యవస్థను నిలబెట్టడానికి ప్రభుత్వ రంగ సంస్థలు ఉన్నాయి. ఇవి ప్రజల ఆస్తి. ఒకప్పుడు జవహర్‌లాల్ నెహ్రూ మొదలుకొని దేశాన్ని ఏలిన పాలకులంతా ఇదే విషయాన్ని వెల్లడించగా నరేంద్రమోడీ, బిజెపి పాలకులు మాత్రం 'రివర్స్' గేర్‌లో వెళ్తున్నారు. ప్రభుత్వ రంగం మొత్తాన్ని చాపచుట్టేసి కార్పొరేట్లకు అర్పించే విధానాన్ని తీవ్రం చేశారు. ప్రభుత్వ రంగం వల్ల లక్షల సంఖ్యలో పర్మినెంట్ ఉపాధి లభిస్తోంది. కోట్ల మందికి చిన్న తరహా పరిశ్రమలు, కాంట్రాక్టు, ఆటో, భవన నిర్మాణ రంగాలు, ముఠా, చిల్లర వర్తకులు, ట్రాన్స్‌పోర్టు, ఇంటిపనివారు, వర్తక, వాణిజ్య, సేవారంగాల్లో ఉపాధి లభిస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు లక్షల కోట్ల రూపాయల ఆదాయం కూడా ప్రభుత్వ రంగ సంస్థలవల్లే సమకూరుతోంది. కార్మిక చట్టాలు, హక్కులు అమల్లో ఉంటాయి.

విశాఖ రాష్ట్రంలోనే ప్రత్యేకతను సాధించడం వెనుక కారణం ఇక్కడి ప్రభుత్వ రంగ సంస్థలే. గాజువాక ప్రాంతంలో ఈ పరిశ్రమలు ఉన్నందున దేశ తలసరి ఆదాయంలోనే నెంబర్ 2 స్థానం దక్కింది. ప్రభుత్వ రంగ పరిశ్రమల్లో సామాజిక న్యాయం పరిరక్షించబడుతోంది. దళిత, గిరిజన, వెనుకబడిన తరగతులు, వికలాంగుల సంక్షేమం, రిజర్వేషన్లు అమల్లో ఉంటాయి. ప్రైవేటీకరణ జరిగితే ఇవేవీ అమలు కావు. లక్షల సంఖ్యలో కుటుంబాలు రోడ్డునపడతాయి. ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక సంక్షోభాలు వచ్చి దేశాల ఆర్థిక వ్యవస్థలు కుప్పకూలిపోయినా భారత్ ఆర్థిక వ్యవస్థ నిలకడగా ఉండడానికి కారణం ప్రభుత్వ రంగం ప్రభుత్వ నియంత్రణలోనే ఉండడం. ప్రభుత్వరంగంతోనే దేశాభివృద్ధి సాధ్యం.

ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు
MAY DAY
శ్రామిక జీవన సౌందర్యానికి ప్రతీకగా నిలిచిన "మేడే" శుభసందర్భంగా
కార్మిక సోదరులకు, సోదరీమణులకు కార్మికదినోత్సవ శుభాకాంక్షలతో...
SKY INFRA & HOMES
building dreams
MIG-237, # 1-3/2, APHB SAPTHAGIRI COLONY,
Opp. V Convention, PM Palem,
Madhurawada, Visakhapatnam - 530041

మేడే శుభాకాంక్షలు
MAY day
శ్రమ జీవుల జీవన వికాసానికి
నయవంచక పాలన పీడ విముక్తికి
రండి కలిసి నడుద్దాం...
మేడే స్ఫూర్తితో ఉద్యమాలకు
పునరంకితమవుదాం...
వెంగమాంబ క్రషర్ స్టోన్స్ &
వి.వి.ఆర్.అసోసియేట్స్
క్రిష్ణాపురం గ్రామం, పద్మనాభం, విశాఖ జిల్లా.

SREE NAVODAYA
Junior College | IIT-Medical Akademy
COURSES: INTER (M.P.C+ IIT-JEE ADVANCED)
INTER(M.P.C+IIT-JEE MAINS)
INTER (M.P.C+EAPCET)
INTER (Bi.P.C+NEET)
INTER (Bi.P.C+EAMCET)
HOSTEL & BUS FACILITY
K.RITHIKA M.P.C 990/1000
P.MENAKA Bi.P.C 980/1000
TATA SATVIKA M.P.C 465/470
SYED KASHIFA TARANNUM Bi.P.C 434/440
K.SATYA SAI PRASEEDA M.P.C 458/470
B.HEMA MADHURI Bi.P.C 431/440
K.AARTHI SUDHEER JEE MAINS 99.34
M.SRUTHI PATNAIK AUCET 13th RANK
IIT & MAIN SEATS - 42
NEET SEATS - 20
Gurudwara : 9948757699
Sujathanagar : 7416592345
Pendurthi : 7416582345

ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు
సమ సమాజ స్థాపక కోసం....
నవ సమాజ నిర్మాణం కోసం...
సమకాలీన సమస్యల పరిష్కారం కోసం...
మనమంతా చేతులు కలుపుదాం.
"మేడే" శుభాకాంక్షలతో..
1 MAY
జివియంసి టౌన్‌ప్లానింగ్
విభాగం జోన్-5

ప్రపంచ కార్మికదినోత్సవ శుభాకాంక్షలు
ప్రపంచ కార్మికులారా ఏకం కండి!
ప్రయివేటీకరణ వ్యతిరేకించండి!
భీమా రంగాన్ని రక్షించండి.
MAY day
INSURANCE CORPORATION
EMPLOYEES' UNION
aiiea | SCZIEF
VISAKHAPATNAM DIVISION

May Day Greetings...
VISAKHAPATNAM STEEL PLANT EMPLOYEES
CONSUMER'S CO-OPERATIVE STORES LIMITED
(Regd No. B-1890)
Russian School Building, Russian Complex, Sector 1, Ukkunagaram, Visakhapatnam - 530 032
E-Mail : vspeccs@gmail.com Ph : 0891-2518305, Cell : 93968 82284
BOARD OF DIRECTORS
Sri. JAGADEESWARA RAO B.T, President
Sri. AKULA NOOKA RAJU, Vice-President
Sri. GANTLA NAGABHUSHANAM, Secretary
Sri. P.RAMA KRISHNA RAO, Treasurer
Sri. ADUGULA VENKATA SIVA SATYANARAYANA, Director
Sri. D.V. NAGABABU, Director
Sri. EYYAPU LOKESH, Director
Smt. N.BHANU, Director
Sri. K.SRINIVAS, Director

శ్రమదోపిడీపై పెనుగర్జన మేడే

(మొదటి పేజీ తరువాయి..) కార్మికుల సంఖ్య పెరుగుతోంది. ఉదారవాద విధానాల వల్ల దేశంలో 50 లక్షలకుపైగా సంఘటిత రంగంలో ఉద్యోగాలు రద్దయిపోయాయి. ప్రస్తుతం దేశంలో 94.7 శాతం మంది అసంఘటిత రంగంలో పనిచేస్తున్నారు. వీరికి కనీస వేతనాలు, పని గంటలు లేవు. బోనస్, పిఎఫ్, ఇఎస్ఐ వంటి కనీస సదుపాయాలు అమలు కావడం లేదు. సమానపనికి సమాన వేతనాలు లభించడం లేదు. వేతనాల మధ్య వ్యత్యాసం పెరుగుతోంది. కూర్చొని అజమాయిషీ చెలాయించేవారికి వేలల్లో, లక్షల్లో వేతనాలు లభిస్తే, రక్తాన్ని చెమటగా మార్చి సంపదను సృష్టిస్తున్నవారికి అర్ధాకలి బతుకే గతవుతోంది. చాలీచాలని వేతనాలతో దుర్భరజీవనం గడుపుతున్న అసంఘటిత కార్మికులను ఆదుకోవడానికి ప్రభుత్వాలు ఎటువంటి సంక్షేమ చర్యలూ చేపట్టడం లేదు. కనీస హక్కుల కోసం, వేతనాల కోసం ఉద్యమిస్తున్న వారిపై ప్రభుత్వం దారుణమైన అణచివేతకు పాల్పడుతోంది. కార్మికుల హక్కులను కాపాడటం కోసం ఏర్పాటు చేసిన లేబరు డిపార్టుమెంట్‌ను నిర్వీర్యం చేస్తున్నారు. ప్రత్యేక ఆర్థిక మండళ్లలోకి కార్మికశాఖ అధికారులను అనుమతించడం లేదు. కార్మికుడికి కష్టం కలిగితే చెప్పుకునే దిక్కులేకుండా చేస్తున్నారు. సంఘాలను పెట్టుకుంటే విధుల్లోంచి తొలగిస్తున్నారు. ఇటువంటి కార్మిక వ్యతిరేక విధానాలపై ఐక్య పోరాటాలు సాగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఆంధ్రాలో అరుణతార.. వెలసిందీ మేడే నాడే..

ఆంధ్రాలో అరుణతార వెలసింది మేడే నాడే. విప్లవానికి, దేశంలో కమ్యూనిస్టు నూతన చరితకు ఊపిరిలూదిన పోరు శిఖరం పుచ్చలపల్లి సుందరయ్య జననమూ విశ్వ కార్మికులు హక్కుల పండగ చేసుకుంటున్న మేడే నాడే. ఈ రెండూ కాకతాళీయమే అయినా చరిత్రకు ఒక నూతన అధ్యాయమైంది. శ్రామికుల వెన్నుతట్టి వెన్నంటి నిలిచి హక్కుల కోసం విప్లవ నినాదం చేసిన పుచ్చలపల్లి సుందరయ్య అడుగులు పీడిత తాడిత, బడుగుల గుండెల్లో.. జాతి చరిత్రలో చిరస్మరణీయమైనవిగా నిలిచిపోయాయి. హక్కుల కోసం ఆయన సాగించిన పోరుబాటలో మిగిల్చిన అడుగు జాడలే నేటి పోరాటాలకు వెలుగు దివ్వెలుగా ఉన్నాయి.

విశాఖ స్టీల్‌ప్లాంట్‌కి
సొంత గనులు
కేటాయించాలి.
విశాఖ స్టీల్‌ప్లాంట్
ప్రభుత్వరంగంలోనే
కొనసాగాలి.
కార్మికదినోత్సవం సందర్భంగా
కార్మికులకు మేడే శుభాకాంక్షలు
శ్రీమతి & శ్రీ కూన వెంకటరావు - జనార్ధనమ్మ దంపతులు
స్టీల్‌ప్లాంట్ సిఐటియు నాయకులు
స్టీల్‌ప్లాంట్ విశ్రాంత ఉద్యోగి
కంచరపాలెం జోన్ సిపిఎం పార్టీ నాయకులు
ఐద్వా నాయకురాలు
కంచరపాలెం జోన్
సిపిఎం పార్టీ నాయకురాలు

మేడే శుభాకాంక్షలు
శ్రమ జీవుల జీవన వికాసానికి
నయవంచక పాలన పీడ విముక్తికి
రండి కలిసి నడుద్దాం...
మేడే స్ఫూర్తితో
ఉద్యమాలకు
పునరంకితమవుదాం...
MAY day
UNITED PORT & DOCK
EMPLOYEES UNION (CITU)

శ్రామిక దినోత్సవ శుభాకాంక్షలు
చెమటోడ్చి దేశ సంపదను సృష్టిస్తున్న
అఖిల భారత శ్రామిక జనావళికి
కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు
పి.వెంకటరెడ్డి
గౌ॥ అధ్యక్షులు
సెల్: 9490098805
టి.నూకరాజు
అధ్యక్షులు
సెల్: 9966748686
ఉరుకూటి రాజు
ప్రధాన కార్యదర్శి
సెల్: 9502595180
ఆఫీస్ బేరర్స్

బి.రత్నం	పి.అప్పలరాజు	పి.అనిల్‌కుమార్	సోములమ్మ
ఎం.వి.ప్రసాద్	ఎస్.రమణ	అజయ్	ఆర్.శ్రీనివాస్
వి.కృష్ణారావు	ఆర్.లక్ష్మణమూర్తి	జె.ఆర్.నాయుడు	వెంకటరావు
జి.అప్పారావు	ఓ.అప్పారావు	వరలక్ష్మీ	రాజశేఖర్
ఎం. సూరీడు	మహేశ్వరి	ఎం.ఈశ్వరరావు	అప్పన్న
ఎస్.ఇందీవర	ఇ. ఆదినారాయణ	వెంకటలక్ష్మి	మీనాక్షి
డి.రాజు	డి.శంకర్‌రెడ్డి	కె.రమణ	బి.రాము
రామప్పడు	శ్రీనివాసరావు	ఉమ	సత్యవతి
శేషుబాబు	సిహెచ్.కిరణ్‌కుమార్	ఎస్.గణేష్	

గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్
(సి.ఐ.టి.యు. అనుబంధం) రిజి.నెం. డి/1079/89
డోర్. నెం. 28-6-8, ఎన్.పి.ఆర్.భవన్, యల్లమ్మతోట,
జగదాంబ జంక్షన్, విశాఖపట్నం-20.

MAY DAY
మేడే
శుభాకాంక్షలు
శ్రమైక జీవన సౌందర్యానికి
ప్రతీకగా నిలిచిన
"మేడే" శుభసందర్భంగా
కార్మిక సోదరులకు, సోదరీమణులకు
కార్మికదినోత్సవ శుభాకాంక్షలతో...
డా॥ ఎన్.ఎన్.రాజు
M.D. D.P.M.
Specialist in brain, Fits
Nervous and Mental Diseases
" మద్యం తాగడం-దెయ్యం పట్టడం
మానసిక రోగ లక్షణాలు "
'మహర్షి'
మానసిక వైద్యసంస్థ
101, విష్ణు సూర్యప్రభ పేరడైజ్, మసీదు జంక్షన్,
జగదాంబ దగ్గర, విశాఖపట్నం - 530 002
ఫోన్: 0891-2724347, 8008111505

కార్మికదినోత్సవ శుభాకాంక్షలు
రక్తాన్ని చిందించైనా.. స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకుంటాం.
32 మంది త్యాగ ఫలితంగా ఏర్పడిన స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు
నిరంతరం పోరాడుతాం. కార్మికులకు, శ్రేయోభిలాషులకు
మేడే శుభాకాంక్షలు తెలియజేస్తూ...
జై INTUC
NEERUKONDA RAMACHANDRA RAO
ఐ.ఎన్.టి.యు.సి. రాష్ట్ర ఉపాధ్యక్షులు,
ఐ.ఎన్.టి.యు.సి. జిల్లా ప్రధాన కార్యదర్శి
విశాఖ స్టీల్ ఐ.ఎన్.టి.యు.సి. అధ్యక్షులు

విశాఖ ఉక్కు - ఆంధ్రుల హక్కు
విశాఖ స్టీల్‌ప్లాంట్ అమ్మనివ్వం...
విశాఖ స్టీల్‌ప్లాంట్ సెయిల్‌లో విలీనం చెయ్యాలి.
HAPPY LABOUR DAY
MAY DAY
1st MAY
కేంద్ర ప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొడదాం.
స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ అడ్డుకుందాం. లేబర్ కోడ్‌లు రద్దుచేసే వరకు పోరాడుదాం.
మేడే స్ఫూర్తితో ఉద్యమిద్దాం...ఉక్కు ఉద్యోగులు, అధికారులు, కాంట్రాక్టు కార్మికులందరికీ మేడే శుభాకాంక్షలు
స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయీస్ యూనియన్ (CITU)
స్టీల్‌ప్లాంట్ కాంట్రాక్ట్ లేబర్ యూనియన్ (CITU)
స్టీల్‌ప్లాంట్ క్యాంటిన్ ఎంప్లాయీస్ యూనియన్ (CITU)

అంగన్‌వాడీల విజయ గీతిక

2023 డిసెంబరు 12 నుండి 42 రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీలు చేసిన నిరవధిక సమ్మె పోరాటం చారిత్రాత్మక విజయం సాధించింది. లక్షా 5 వేల మంది అంగన్‌వాడీ వర్కర్లు, ఆయాలు, మినీ వర్కర్లు పట్టుదలగా ఉద్యమాన్ని నడిపారు. దశలవారీగా రోజురోజుకూ పోరాటాన్ని ఉధృతం చేసి రాష్ట్ర బంద్ పిలుపునకు కూడా సిద్ధమయ్యారు. 24 గంటల దీక్షలు చేశారు. నాయకత్వం నిరవధిక దీక్షలకు దిగింది. అన్ని రకాల పోరాటాలతో ఎన్ని రోజులైనా కొనసాగించాలని నిర్ణయించారు. అంగన్‌వాడీల అకుంఠిత దీక్ష, పట్టుదల ఈ పోరాట విజయానికి కీలకం. పైగా లబ్ధిదారుల, ప్రజల మద్దతు విస్తృతంగా లభించింది. ఇదే కాలంలో రాష్ట్రంలో మున్సిపల్ కార్మికులు 16 రోజులపాటు సమరశీల పోరాటం నడిపారు. వారి పట్టుదలకు రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి ఒప్పందం చేసింది. అంతేగాక, ఈ కాలంలో ఎస్‌ఎస్‌ఎ కార్మికుల సమరశీల పోరాట ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి వారితో ఒప్పందం చేయవలసి వచ్చింది. పోరాటాలే సమస్యల పరిష్కారానికి మార్గమని మరోమారు నిరూపితమైంది.

జనవరి 22 ఒప్పందం జరిగే రోజు వరకూ పోలీసుల జోక్యం లేకుండా జాగ్రత్త పడ్డారు. పోలీసులు రంగ ప్రవేశం చేస్తే అంగన్‌వాడీలు మరింతగా తిరగబడతారని ప్రభుత్వానికి తెలుసు. జగనన్నకు కోటి సంతకాలు సమర్పించడాన్ని పోలీసులు అడ్డుకోవడంతో ఉద్యమం తారస్థాయికి చేరింది. ప్రభుత్వం దిగి వచ్చింది. అన్ని క్రమశిక్షణా చర్యలూ ఆగిపోయాయి. షోకాజ్‌లు, టెర్మినేషన్లు ఎందుకూ పనికి రాకుండా పోయాయి. పోలీస్ కేసులు ఎత్తివేస్తామని కూడా ప్రభుత్వం హామీ ఇచ్చింది. డిమాండ్లు సాధించారు. మైలవరంలో పోలీసు కేసుల్లో ఉన్న అంగన్‌వాడీలతో సహా రాష్ట్రమంతటా అంగన్‌వాడీలు డ్యూటీలో చేరారు. దేశంలో అన్ని రాష్ట్రాల్లో జరిగిన అంగన్‌వాడీల పోరాటాల కంటే ఆంధ్రప్రదేశ్‌లో మెరుగైన విజయం సాధించారని అఖిల భారత అంగన్‌వాడీ నాయకులు ఎ.ఆర్.సింధు కొనియాడారు.అంగన్‌వాడీలు ఎన్ని రోజులు పోరాడతారో చూద్దామని ఆరు సార్లు చర్చలు జరుపుతూ జాప్యం చేసే ఎత్తుగడ చేపట్టింది రాష్ట్ర ప్రభుత్వం. ఆదర్శప్రాయమైన ఈ పోరాటాన్ని అభినందించాలి.

కార్మికులు ఏం సాధించారు ?

సమ్మె ప్రారంభించినప్పటి నుంచీ రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీలకు 'డబ్బులు పెంచం' అని జనవరి 22 వరకూ ఒకే మొండి వైఖరి తీసుకున్నది. పోరాట ఫలితంగా మెరుగైన వేతనాన్ని యూనియన్‌లతో చర్చించి 2024 జులై నుంచి అమలు జరుపుతామని జనవరి 22వ తేదీ రాత్రి జరిగిన చర్చల్లో ప్రభుత్వం అంగీకరించడం ఈ పోరాట విజయంలో కీలకం. లక్ష మంది అంగన్‌వాడీలకు జీతాలు పెంచితే మరో 2 లక్షల మంది స్కీమ్ కార్మికులకు పెంచవలసి వస్తుందని ప్రభుత్వ వాదన. వేతనాల పెంపు ఒప్పందంలో అంకెలు కానరావు. కానీ ఈ ఒప్పందం వల్ల ఏ ప్రభుత్వం అయినా యూనియన్లతో తప్పక చర్చించి 2024 జులై నుండి వేతనాలు పెంచాలి.

సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం.. రిటైర్‌మెంట్ తరువాత వర్కర్‌కు ఇచ్చే గ్రాట్యూటీ తక్షణం రూ.1.20 లక్షలు (తెలంగాణలో రూ.లక్ష), ఆయాకు రూ.60 వేలు (తెలంగాణలో రూ.50 వేలు) ఇవ్వడానికి ప్రభుత్వం అంగీకరించింది. రాష్ట్ర ప్రభుత్వం గ్రాట్యూటీ చెల్లించడానికి అనుకూలంగా కేంద్ర ప్రభుత్వానికి సిఫార్స్ చేస్తుంది. కేంద్ర ప్రభుత్వ ఆమోదంతో చట్ట ప్రకారం మిగిలిన సుమారు రూ.50 వేలు కూడా పెంచుతామని అంగీకరించారు.

రాష్ట్రంలో 5,600 మినీ అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. మినీ అంగన్‌వాడీలను 'మెయిన్ అంగన్‌వాడీ కేంద్రాలు'గా మార్చడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగీకరించాయి. ఇది 30 సంవత్సరాల డిమాండ్. జనాభా పెరిగినా మినీ సెంటర్లను ఇప్పటి వరకూ మార్చలేదు. ఇప్పుడు మినీ వర్కర్లుగా ఉన్న వారందరూ వర్కర్లుగా మారతారు. వారి జీతం నెలకు రూ.7 వేల నుండి నేరుగా రూ.11,500కు పెరుగుతుంది. జులై నుండి పెరిగే జీతం కూడా వారికి అదనంగా వస్తుంది. సుమారు 5 వేల మంది కొత్త వారికి ఆయాలుగా ఉద్యోగాలు వస్తాయి. ఇది మంచి విజయం.

విశాఖ నగరంలో భారీ ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు (ఫైల్‌ఫొటో)

అంగన్‌వాడీ వర్కర్లు, ఆయాలు, మినీ వర్కర్లందరికీ రిటైర్‌మెంట్ వయస్సు 60 నుంచి 62 సంవత్సరాలుగా మారుతుంది. అంగన్‌వాడీలందరికీ 2 సంవత్సరాలు అదనంగా పనిచేసే హక్కు లభించడంతోపాటు జీతాలు పెరగడంవల్ల వారి జీవితాలు ఎంతో కొంత మెరుగవుతాయి. అంగన్‌వాడీ హెల్పర్ల ప్రమోషన్ వయస్సు 45 నుండి 50 సంవత్సరాలకు పెంచడానికి జీవో ఇచ్చింది. ఇప్పటి వరకూ ఆయాల ప్రమోషన్‌కు వయస్సు అడ్డం వచ్చేది. ఇప్పుడు ఆ సమస్యను పరిష్కరించుకున్నారు. అంగన్‌వాడీ వర్కర్లు ప్రతి నెలా ప్రాజెక్టు మీటింగ్‌లకు వెళ్లడానికి ప్రయాణ ఖర్చులు 2017 నుండి ప్రభుత్వాలు ఎగ్గొట్టాయి. ఇప్పటి నుండి చెల్లించడానికి జీవో వచ్చింది. గతంలో లేనిది ఆయాలకు రెండు నెలలకు ఒకసారి మీటింగ్‌లకు వెళ్లడానికి రవాణా చార్జీలు ఇవ్వడానికి కూడా జీవో ఇచ్చింది. పాత బాకీలను చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది.

సర్వీస్‌లో చనిపోయిన అంగన్‌వాడీల కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వడానికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. సర్వీస్‌లో మరణించిన వారి కుటుంబాలకు వైఎస్‌ఆర్ బీమా అమలు చేస్తారు. చనిపోయిన వారి కుటుంబాలకు దహన (మట్టి) ఖర్చులు సాధించుకున్నారు.

నాలుగు యాప్‌లు కలిపి ఒక యాప్‌గా మార్చి నెల నుండి అమల్లోకి తేవడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించింది. అంగన్‌వాడీ కేంద్రాలను అభివృద్ధి చేయాలనే డిమాండ్‌పై వైఎస్‌ఆర్ సంపూర్ణ పోషణ మెనూ చార్జీలు, మెనూ పెంపు, గ్యాస్ తదితర సమస్యల పరిష్కారానికి కమిటీ వేశారు. కమిటీ సిఫార్సుల మేరకు అంగన్‌వాడీ కేంద్రాలను అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది.

సమరశీల పోరాటాలు జరిగిన చోట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జీతాలు చెల్లించడానికి మొండిగా నిరాకరిస్తున్నాయి. విశాఖ స్టీల్‌ప్లాంట్, టీటీడీ కార్మికులతో సహ సమ్మె కాలంలో జీతాలు కోల్పోయినప్పటికీ కార్మికులు త్యాగం చేసి పోరాటాలు చేస్తున్నారు. అంగన్‌వాడీ కార్మికులు సమ్మె కాలపు జీతాలు సాధించడం మంచి విజయం. రాష్ట్రంలోని కార్మిక వర్గం అంగన్‌వాడీల పోరాటానికి మద్దతుగా రాష్ట్ర వ్యాప్తంగా జనవరి 9, 20న అన్ని జిల్లాల్లో రాస్తారోకోలు చేశారు. జాతీయ రహదారిపై బైఠాయింపులు చేపట్టారు. నిరసనలు తెలిపారు. నిధులు వసూలు చేసి అపూర్వ మద్దతు ప్రకటించారు. ప్రభుత్వం దిగివచ్చిన తరువాత సకాలంలో పోరాటాన్ని ముగించారు. అంగన్‌వాడీలు గత రెండేళ్లలో హర్యానా, ఢిల్లీ, బీహార్, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో మంచి పోరాటాలను నడిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎస్మా ప్రయోగించినా ఎదిరించి విజయం సాధించేవరకు ధైర్యంగా పోరాడారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఎన్‌జీఓలకు పీఆర్‌సీలో కోత వేసింది. విద్యుత్ ఉద్యోగులను దగా చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేస్తామన్న మాట తప్పింది. ఇటువంటి పరిస్థితుల్లో అంగన్‌వాడీలు సాధించుకున్న విజయం సాపేక్షంగా మెరుగైనది. అంగన్‌వాడీ పోరాట అనుభవాలను యావత్తు కార్మికవర్గం ఆదర్శంగా తీసుకోవాలి.

- సిహెచ్. నరసింగరావు,
సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

సీన్ రివర్స్-బతకడానికి పల్లెబాట

'కూటి కోసం, కూలి కోసం ..పట్టణంలో బతుకుదామని.. తల్లిమాటలు చెవిన పెట్టక... బయలుదేరిన బాటసారికి..' అంటూ మహాకవి శ్రీశ్రీ రాసిన కవిత గుర్తుంది కదూ! ఇప్పుడు సీన్ రివర్స్ అయింది. పాలకుల విధానాల పుణ్యమా అని బస్తీలు బతుకు నివ్వడం మానేశాయి. దీంతో పొట్ట చేతపట్టుకుని పల్లె బాట పడుతున్న వారి సంఖ్య ఏటికేడాది పెరుగుతోంది. మూడు సంవత్సరాల కాలంలో దేశ వ్యాప్తంగా 5.6 కోట్ల మంది పట్టణాల నుండి పల్లెలకు చేరారు. ఉపాధి కోసం వ్యవసాయాన్ని ఆశ్రయించారు. ఇది దేశ విభజన సమయంలో జరిగిన వలసల కన్నా ఎక్కువ! ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ (ఐఎల్‌ఓ) ఇటీవల విడుదల చేసిన 'ఇండియా ఎంప్లాయిమెంట్ రిపోర్ట్-2024' ఈ విషయాన్ని ధృవీకరించింది. ఐఎల్‌ఓతో పాటు, ఇన్‌స్టిట్యూట్ ఫర్ హ్యూమన్ డెవలప్‌మెంట్, ఢిల్లీకి చెందిన ఎన్‌జీఓ ఇండియన్ సొసైటీ ఆఫ్ లేబర్ ఎకనామిక్స్ కలిసి 2020-2022 కాలానికి ఈ నివేదికను రూపొందించాయి. పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వేలు, జాతీయ నమూనా సర్వేలు తదితర ప్రభుత్వ గణాంకాలే ఈ నివేదికకు ఆధారంకావడం గమనార్హం.

కరోనాతో ప్రారంభం

మోడీ ప్రభుత్వ నిర్వాకం కారణంగా కరోనా సమయంలో వలసకార్మికుల సుదీర్ఘ పాదయాత్రలను దేశం చూసింది. నగరాలు, పట్టణాల్లో పట్టించుకునే దిక్కు లేకపోవడంతో కరోనా విజృంభించిన 2020వ సంవత్సరంలో మూడు కోట్ల మందికిపైగా పల్లెలకు చేరినట్లు ఐఎల్‌ఓ నిర్ధారించింది. ఆ ఏడాది వ్యవసాయం, అనుబంధ రంగాల్లో కార్మికుల సంఖ్య 3.80 కోట్ల మంది పెరిగారు. ఆ తరువాత కూడా గ్రామాలకు వలసలు కొనసాగాయి. 2021వ సంవత్సరంలో వ్యయసాయ రంగంలో 1.21 కోట్ల మంది కార్మికులు పెరిగారు. 2022లో 1.29 కోట్ల మంది ఇలా పల్లెలకు చేరారు. అంతకుముందు వృద్ధులతో పాటు యువకులు కూడా వ్యవసాయం నుండి బయటకు వచ్చేవారు. 2000-2019 సంవత్సరాల మధ్య ఈ పరిస్థితి స్పష్టంగా కనిపించింది. ఇప్పుడు మళ్లీ పల్లెల్లో వ్యవసాయ పనుల్లోకి యువత చేరుతున్నట్లు ఐఎల్‌ఓ తెలిపింది. 'వ్యవసాయ రంగం వెలువల పని అవకాశాలు లేకపోవడం, మహమ్మారి కారణంగా ఆర్థిక మందగమనంలో ప్రజలు వెనక్కి వెడుతున్నారు' అని నివేదికలో పేర్కొన్నారు. వీరిలో పెద్ద సంఖ్యలో మహిళలు కూడా ఉన్నట్లు ఐఎల్‌ఓ తెలిపింది. '2000-2019 కాలంలో శ్రామిక శక్తిలో పురుషుల కంటే మహిళల వాటా తక్కువగా ఉంది. కానీ 2019-2022 మధ్య గ్రామీణ ప్రాంతాల్లో ఈ పరిస్థితి తారుమారైంది' అని కూడా ఈ నివేదికలో పేర్కొన్నారు. దీని ప్రకారం 'పురుషుల కంటే మహిళలు వ్యవసాయ రంగంలోకి పెద్ద సంఖ్యలో చేరారు. 2022లో వ్యవసాయంలో పనిచేస్తున్న పురుషుల శాతం 38.1 కాగా, మహిళల సంఖ్య 62.8శాతం' అని నివేదిక వివరించి పురుషులు పట్టణాల్లో పనుల కోసం వెతుకుతుంటే మహిళలు గ్రామాలకు చేరి ఉండవచ్చన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. అదే విధంగా ఉపాధి కార్మికులు, నిర్మాణరంగ కార్మికులు పెద్దసంఖ్యలో గ్రామాలకు వచ్చి ఉంటారని ఐఎల్‌ఓ నివేదికలో పేర్కొన్నారు.

అభివృద్ధా -తిరోగమనమా!

పల్లెల నుండి జనం పట్టణాలకు వలసరావడం, పారిశ్రామిక ఉత్పత్తిలో భాగం కావడాన్ని అభివృద్ధిగా భావిస్తారు. ఇప్పటికే అభివృద్ధి చెందిన దేశాలతో పాటు, అభివృద్ధి చెందుతున్న దేశాల గణాంకాలు కూడా ఇదే విషయాన్ని చెబుతాయి. మన దేశం కూడా వ్యవసాయ శ్రామిక శక్తిని వ్యవసాయేతర రంగాలకు మార్చడానికి ఎంతగానో ప్రయత్నించింది. నగరాలు, పట్టణాల కేంద్రంగా అభివృద్ధి ప్రణాళికలను రూపొందించింది. ఫలితంగా మహానగరాలు, విశ్వనగరాలు ఆవిర్భవించాయి. బతకడానికి వచ్చిన పల్లెజనం కార్మికులుగా స్థిరపడ్డారు. వారితో పాటే పేదరికం స్థిరపడింది. అంతరాలు పెరిగాయి. ఉపాధి లేక, పల్లెలకు బస్తీ జనం పోలోమం టున్నారు. బతకడం కోసం పేదలు ఇలా పల్లెబాట పట్టడాన్ని అభివృద్ధి అంటారా తిరోగమనం అంటారా?

త్యాగశీలతకు మారుపేరు సుందరయ్య

నేడు ఆ మహనీయుని జయంతి



పుచ్చలపల్లి సుందరయ్య బాగా కలవారింట పుట్టారు. గొప్ప నాయకునికి ఉండాల్సిన త్యాగశీలత, నిరాడంబరత్వం, తాను నమ్మిన విషయాలను నిష్టగా భల్లూకపట్టుతో అనుసరించడం ఆయనకు చిన్ననాడే అలవడ్డాయి. ఏది చేసినా నిష్టగా, తపస్త్రీవ్రతంగా చేయడం ఆయనకు అలవాటైపోయింది. ఈ గుణం పధ్నాలుగో ఏటనే రాజకీయాల్లో ప్రవేశించి, 'సోదర సమితి'ని స్థాపించినప్పుడు పొటమరించి, అన్నవరం ఆశ్రమంలో చిగురించి, సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనలో విరిసి, బోర్‌స్టల్ స్కూలు శిక్ష అనుభవంతో మరింత విస్తరించి ఆయనను ఒక మహానాయకునిగా తీర్చిదిద్దింది.

సుందరయ్య నెల్లూరు జిల్లా అలగానిపాడులో 1913 మే ఒకటిన ఓ ధనిక రైతు కుటుంబంలో జన్మించారు. బాల్యంలోనే వివేకానంద, రామతీర్థుల బోధనలను ఆకళింపు చేసుకున్నారు. గాంధీజీ దేశసేవా దీక్షతో ఉత్తేజితులయ్యారు. కందుకూరి వీరేశలింగం, గురజాడ అప్పారావు, కొమర్రాజు లక్ష్మణరావు వంటి ఆంధ్ర మహాపురుషుల సాహితీ వికాసంతోనూ, సాంఘిక చైతన్యంతోనూ ఆంధ్రాభిమానాన్ని పెంపొందించుకున్నారు. తన 14వ ఏటనే మద్రాసులో అఖిల భారత కాంగ్రెస్ మహాసభను సందర్శించారు. సైమన్ కమిషన్‌ను బహిష్కరిస్తూ జరిగిన హర్తాళ్‌లోనూ, ప్రదర్శనలోనూ పాల్గొన్నారు. 1930లో మద్రాసు లయోలా కళాశాలలో ఇంటర్ చదువుతూ తోటి విద్యార్థులతో కలిసి 'సోదర సమితి' స్థాపించారు. దేశాభిమానాన్ని పెంపొందించడం, రాజకీయాలను అవగాహన చేసుకోవడం, ఆదివారాల్లో ఖద్దరు అమ్మడం, కసరత్తు చేయడం, సాంఘిక దురాచారాలను రూపుమాపడం, సెలవు రోజుల్లో తమ గ్రామాల్లోని రైతు కూలీలను విజ్ఞానవంతులుగా చేయడానికి కృషి, సేవ చేయడం 'సోదర సమితి' లక్ష్యాలు. సుందరయ్య ఓ వేమన జయంతినాడు గ్రామంలో సవర్ణ హిందువులకూ, దళితులకూ కలిపి భోజనం ఏర్పాట్లు చేశారు. గ్రామంలోని ధనిక రైతులూ, సనాతనులూ దీన్ని వ్యతిరేకిస్తూ దౌర్జన్యానికి తలపడ్డారు. గాంధీ పంథాపై విశ్వాసమున్న సుందరయ్య ఆనాడు వారి హృదయాల్లో పరివర్తన తీసుకొచ్చేందుకు రెండురోజులపాటు నిరశన దీక్ష చేశారు.

1930 ఏప్రిల్‌లో గాంధీజీ పిలుపునందుకొని పూర్తిగా స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొనాలనే సంకల్పంతో కళాశాల చదువుకు స్వస్తి చెప్పదలిచారు. తల్లికీ, అన్నకూ కాలేజీ వదిలిపెడుతున్నానని ఉత్తరం రాసి పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో ఉన్న సత్యాగ్రహ శిబిరంలో చేరారు. అక్కడాయన.. తన నిరంతర కృషికి నిరాడంబరమైన, నిర్మాణాత్మకమైన జీవితానికి అందరి అభిమానాన్ని చూరగొన్నారు. తరువాత ఆయన అక్కడుండగానే ప్రభుత్వం అరెస్టు చేసి రెండేళ్ల శిక్ష విధించింది. బాలుడవడంతో ఆయనను తంజావూరులోని బోర్‌స్టల్ స్కూలుకు పంపించారు. అక్కడ రాజకీయ ఖైదీలనుభవిస్తున్న దుర్భర పరిస్థితులకు అసమ్మతిగా జరిగిన ఆందోళనకు నాయకత్వం వహించి రెండుసార్లు నిరసన వ్రతాలను నిర్వహించారు.

1933లో హరిజనోద్యమ సందర్భంగా గాంధీజీ ఆంధ్రదేశ సంచారం చేసినప్పుడు కాంగ్రెస్ వలంటీర్ సంస్థకు ఉపఅధికారిగా పనిచేశారు. శాసనోల్లంఘనోద్యమం విఫలం కావడంతో ఆయన అనేకమంది యువకులతోపాటు దేశ స్వాతంత్ర్య సాధనకు ఇతర మార్గాల గురించి ఆలోచించసాగారు. బలప్రయోగంతో మాత్రమే బ్రిటీషు వారిని పారదోలగలమనే ఆలోచనలోకి వచ్చి టెర్రరిస్టులతో సంబంధాలను పెట్టుకోవడం ప్రారంభించారు. బెంగుళూరులో ఉన్నప్పుడు మార్క్సిస్టు సాహిత్యాన్నీ రష్యా విప్లవానికి సంబంధించిన పుస్తకాలనూ అధ్యయనం చేశారు. ఈ పరిస్థితుల్లో ఆయనకు దక్షిణ భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీని నెలకొల్పడానికి ఉత్తరాది నుంచి పంపబడిన అమీర్ హైదర్‌ఖాన్‌తో సంబంధం ఏర్పడింది. దానితో సుందరయ్య తన తోటి సహచరులకూ, కాంగ్రెస్‌లోని విప్లవ భావాలుగల యువకులకూ టెర్రరిస్టు ఉద్యమంతో ఉపయోగం లేదని వివరించి వారినందరినీ కమ్యూనిస్టు పార్టీవైపు తిప్పడం ప్రారంభించారు.

1934లో ఆంధ్రలో కమ్యూనిస్టు పార్టీని స్థాపించారు. పార్టీని నిర్మిస్తూనే ఆయన కాంగ్రెస్ కార్యకలాపాల్లో కూడా చురుగ్గా పాల్గొనేవారు. అదేఏడు పిసిసి సభ్యుడుగానూ, ఎఐసిసి సభ్యుడుగానూ ఎన్నుకోబడ్డారు. ఆ తర్వాత కాంగ్రెస్ సోషలిస్టు పార్టీకి చాలాకాలంపాటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. ఒక్క ఆంధ్రలోనేగాక తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో కూడా కమ్యూనిస్టు పార్టీని స్థాపించే బాధ్యత సుందరయ్యకు అప్పగించారు. కేరళలో ఆనాడు కాంగ్రెస్‌లో అతివాదులుగా పనిచేస్తున్న కృష్ణపిళ్లే, నంబూద్రిపాద్ మొదలగువారితోనూ, తమిళనాడులో పి.రామమూర్తి ప్రభృతులతోనూ సంబంధాలు పెట్టుకొని వారిని కమ్యూనిస్టు పార్టీ వైపునకు ఆకర్షించేటట్టు చేయగలిగారు. వారి సహాయంతో ఆయా రాష్ట్రాల్లో కమ్యూనిస్టు పార్టీని స్థాపించారు. తల్లిదండ్రుల ఆస్తి నుంచి తన వాటాకు వచ్చిన యావదాస్తినీ తెగనమ్మిన సుందరయ్య, ప్రజా ఉద్యమ నిర్మాణానికి ఆ డబ్బులను ఖర్చు పెట్టి ఆంధ్రదేశంలో మహోన్నతమైన త్యాగ సంప్రదాయాన్ని నెలకొల్పారు. సొంత ఆస్తి అంటూ ఏమీ లేకుండా, విప్లవ ప్రజా ఉద్యమానికి సంపూర్ణంగా తన జీవితాన్ని అంకితం చేశారు.

తెలంగాణా ప్రాంతంలో పనిచేస్తున్న ఆంధ్ర మహాసభ నాయకులతో అంతకుముందేగల సంబంధాలను మరింత దృఢపరుచుకొని, అక్కడ నైజాం పరిపాలనకు వ్యతిరేకంగా రైతాంగ సాయుధ పోరాటానికి ప్రత్యక్షంగా నాయకత్వం వహించిన వారిలో సుందరయ్య ఒకరు. యావదాంధ్రదేశం ఒకే ప్రభుత్వం కింద ఉండాల్సిన ఆవశ్యకతను ప్రబోధించుతూ, మొట్టమొదటి సారిగా కమ్యూనిస్టు పార్టీ తరపున 'విశాలాంధ్రలో ప్రజారాజ్యం' అనే పుస్తకాన్ని తెలుగులోనూ, ఆంగ్లంలోనూ ప్రచురించి విశాలాంధ్ర నినాదాన్ని ఆంధ్ర ప్రజల్లోనేగాక యావద్భారతంలోనూ ప్రచారం కావడానికి తోడ్పడ్డారు. ఆ గ్రంథమే ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి పునాది వేసిందంటే అతిశయోక్తి కాదని 'ఆంధ్రపత్రిక' తెలుగు వెలుగు శీర్షికన సుందరయ్య గురించి ప్రస్తావించింది.

తెలంగాణా ప్రాంతంలో ఆంధ్ర మహాసభ నాయకత్వాన నైజాం నవాబుకు, నిరంకుశ, భూస్వామ్య వర్గాలకు వ్యతిరేకంగానూ తిరుగుబాటు ప్రారంభమైంది. అదే సందర్భంలో కోస్తా ఆంధ్రప్రాంతంలో కూడా పీడిత ప్రజలు తమ హక్కులకై ప్రత్యక్ష పోరాటాలకు నానాటికీ తయారవుతున్నారు. ఈ పరిస్థితుల్లో మద్రాసులో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఒక ఆర్డినెన్సు జారీ చేసి కమ్యూనిస్టులను పట్టుకొని డిటెయిన్ చేయడం ప్రారంభించింది. దానితో సుందరయ్య అజ్ఞాతవాసంలోకి వెళ్లాల్సి వచ్చింది. ఈ కాలంలో ఆయన చారిత్రాత్మక వీర తెలంగాణా సాయుధ విప్లవ పోరాటానికి నేతృత్వం వహించారు. 1952లో ఉమ్మడి మద్రాసు రాష్ట్రానికి జరిగిన మొదటి సాధారణ ఎన్నికల్లో ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల్లో కమ్యూనిస్టు పార్టీ పెద్ద పార్టీగా ఎన్నికైంది. అయితే మద్రాసు రాష్ట్ర పరిధిలోని తమిళ ప్రాంతంలోనూ, మరట్వాడా, కర్నాటక ప్రాంతాల్లో కాంగ్రెస్‌కు హెచ్చుగా స్థానాలు రావడంతో కమ్యూనిస్టు పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేకపోయింది. రహస్యంగా ఉండగానే సుందరయ్య రాజ్యసభకు ఎన్నికయ్యారు. 1952లో ఉభయ సభల్లో కాంగ్రెస్ తరువాత కమ్యూనిస్టు పార్టీకే హెచ్చు సీట్లు రావడంతో దానికి ప్రధాన ప్రతిపక్ష హోదా లభించింది. కమ్యూనిస్టు పార్టీ పక్షాన సుందరయ్య పార్లమెంటరీ పార్టీ నాయకుడుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పార్లమెంట్‌లో వచ్చే ప్రతి సమస్యపై క్షుణ్ణంగా అధ్యయనం చేసి, అన్ని చర్చల్లోనూ సుందరయ్య పాల్గొనేవారు. పార్లమెంటరీ వ్యవహారాలనేగాక, పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడుగా ఆయన కేంద్రంలో ఇతర బాధ్యతలు కూడా చూసేవారు. పార్లమెంట్‌లో ప్రతిపక్ష నాయకుడుగా సుందరయ్య తన నిరంతర కృషి ద్వారా నిర్మాణాత్మకమైన సూచనల ద్వారా నిశితమైన విమర్శల ద్వారా అందరి అభిమానాన్నీ గౌరవాన్నీ చూరగొన్నారు.

1955లో ఆంధ్రరాష్ట్రంలో కాంగ్రెస్ మంత్రివర్గం పడిపోయి మధ్యంతర ఎన్నికలు జరిగినప్పుడు సుందరయ్య గన్నవరం నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఎన్నికయ్యారు. దానితో ఆయన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా ఇచ్చి తిరిగి ఆంధ్ర రాజకీయాల్లో ప్రధానంగా పనిచేయనారంభించారు. ఆంధ్ర రాష్ట్ర శాసనసభలోనూ, తర్వాత ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలోనూ సుందరయ్య ప్రతిపక్ష నాయకుడుగా ఉండి ఆ స్థానానికి ఒక విశిష్టతను చేకూర్చారు. అంతకుముందు ఎప్పుడూ పాలక వర్గ పార్టీ ముఖ్యునికే ఇవ్వబడే పబ్లిక్ అకౌంట్ కమిటీ (పిఎసి) అధ్యక్ష పదవిని మొట్టమొదటసారిగా ప్రతిపక్ష నాయకుడికి ఇచ్చి ఆంధ్ర శాసనసభ సుందరయ్యను గౌరవించింది.

విప్లవోద్యమం, పార్టీ నిర్మాణ కార్యక్రమం, పార్టీ–ప్రజాసంఘాల కార్యకలాపాలు, పార్లమెంటరీ రంగం ఏదైనా కానీయండి దేనిలోనైనా సంపూర్ణంగా లీనమై కృషి చేయడం.. ఇతరులకంటే మిన్నగా ఆదర్శప్రాయంగా పనిచేయడం సుందరయ్యలోని ప్రత్యేకత. ఆయన పరిశ్రమశీలత వల్ల ఏ విషయమైనా వివిధ దృక్పథాలతో క్షుణ్ణంగా చదివి, ఆకళింపు చేసుకొని ప్రతివాదులతో పోరుకు ఆయన తలపడేవారు. ఒకసారి పార్లమెంట్‌లో క్రిమినల్ లా సవరణ బిల్లు చర్చకు వచ్చింది. న్యాయ శాస్త్రానికి సంబంధించి క్లిష్టమైన క్లాజులతో నిండి ఉండే ఇలాంటి బిల్లుపై చర్చలో న్యాయవాద సభ్యులు మాత్రమే మామూలుగా పాల్గొనడం కద్దు. అలాంటిది సుందరయ్య ఒక రాత్రంతా కూర్చొని బిల్లును సమగ్రంగా అధ్యయనం చేసి అవగాహన చేసుకొని బిల్లుకు ప్రతిపాదించవలసిన సవరణలను తయారు చేసుకొని మరుసటి రోజు చర్చల్లో న్యాయవాద సభ్యులకంటే బాగా మాట్లాడగలిగారు. ఆయన పరిశ్రమకూ, దీక్షకూ తోటి సభ్యులు ఆశ్చర్యపోయారు. ఓ మారెవరో 'నీకు రాజకీయాలంటే తెలుసునేమో గానీ ఆంధ్ర సాహిత్యం సంగతి ఏమి తెలుసు?' అని అధిక్షేపించారట. ఆనాటికుండే ఆయన నన్నయ మొదలు నేటి ఆధునిక కవులు దాకా రాసిన ప్రధాన గ్రంథాలను పుక్కిటబట్టి అర్థం కాని వాటిని పండితుల వద్ద తెలుసుకొని 'ఇక భయంలేదు' అని గుండె మీద చేయివేసుకున్నారట. అందుకు తార్కాణంగా ఆయనవద్ద ఆంధ్ర సాహిత్యానికి సంబంధించిన పెద్ద గ్రంథాలయమే ఉండేది.

భారత కమ్యూనిస్టు పార్టీలో పొడసూపిన రివిజనిస్టులతో తెగతెంపులు చేసుకొని,1964లో కలకత్తాలో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)ని పునర్నిర్మించారు. ఆ మహాసభలోనే సుందరయ్య పార్టీ అఖిలభారత ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. తిరిగి ఆయన దేశవ్యాపితంగా పార్టీని పునర్నిర్మించడంలో నిమగ్నమయ్యారు. 1967 ఎన్నికల్లో పశ్చిమ బెంగాల్, కేరళ రాష్ట్రాల్లో మార్క్సిస్టు పార్టీ నాయకత్వాన ఐక్య సంఘటనా ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. కేరళలో ఇంఎంఎస్ నంబూద్రిపాద్ ముఖ్యమంత్రిగా ఉండగా.. పశ్చిమ బెంగాల్‌లో జ్యోతిబసు ఉప ముఖ్యమంత్రిగా పనిచేశారు.

ఆ మంత్రివర్గాలు పనిచేస్తున్న కాలంలోనే పార్టీలో తీవ్రవాద పోకడలు ఉత్పన్నమైనాయి. రష్యా–చైనా మధ్య ఏర్పడిన వివిదాలతో ఈ పోకడలు మరింత ఉధృతం కావడంతో పార్టీలో అతివాద దుందుడుకు పెడధోరణి ప్రమాదమేర్పడింది. ఈ ఆటుపోట్లనుంచీ కూడా పార్టీని నిలబెట్టుకోవాల్సివచ్చింది.

తన జీవిత చరమాంకంలో కేంద్ర బాధ్యతలను వదులుకొని రాష్ట్రంలో పార్టీ బాధ్యతలు స్వీకరించారు. ఆనాటికి రాష్ట్రంలో వందలాది మంది యువకులను నక్సలైట్ల పేర అమానుషంగా కాల్చి చంపించిన జలగం వెంగళరావు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున పౌరహక్కుల ఉద్యమాన్ని నిర్మించారు. పౌరహక్కులతో పాటు ప్రజాతంత్ర హక్కుల సంరక్షణకు దేశ ప్రజల దృష్టి మళ్లించడానికి శాయశక్తులా కృషి చేశారు. భార్గవ కమిషన్ ముందు వెంగళరావు ప్రభుత్వం జరిపించిన అమానుష హత్యలు రుజువు చేయించడానికి ఆయన తీవ్రంగా కృషి చేశారు. ప్రజా సమస్యలపై 1980 ప్రాంతాల్లో అన్ని పార్టీలనూ కూడగట్టి అఖిలపక్ష ఉద్యమాలకు అంకురార్పణ చేశారు. చారిత్రాత్మక సిపిఎం 11వ మహాసభను విజయవాడలో జయప్రదంగా నిర్వహించడానికీ, కృష్ణానదీ గర్భంలో బ్రహ్మాండమైన సభ జరపడానికీ నిర్విరామంగా కృషి చేశారు. విప్లవ ప్రజా నాయకుడు, విరామమెరుగని నిష్కలంక ప్రజాసేవకుడు, ఉత్తమ శ్రేణి దేవభక్తుడయిన సుందరయ్య 1985 మే19న కన్నుమూశారు.

చెమట చుక్కను చిందిస్తేనే...

కుదిరితే పరిగెత్తు.. ,
లేకపోతే నడువు...
అదీ చేతకాకపోతే...
పాకుతూ పో.... ,

అంతేకానీ ఒకే చోట అలా
కదలకుండా ఉండిపోకు...
ఉద్యోగం రాలేదని,
వ్యాపారం దెబ్బతినిందని,
స్నేహితుడొకడు మోసం చేశాడని,
ప్రేమించినవాళ్ళు వదిలి
వెళ్ళి పోయారని...
అలాగే ఉండిపోతే ఎలా?

దేహానికి తప్ప, దాహానికి
పనికిరాని
ఆ సముద్రపు కెరటాలే ఎగిసి
ఎగిసి పడుతుంటే...
తలుచుకుంటే...
నీ తలరాత ఇంతే అన్నవాళ్లు కూడా
నీ ముందు తలదించుకునేలా
చేయగల సత్తా నీది,
అలాంటిది ఇప్పుడొచ్చిన
ఆ కాస్త కష్టానికే తలొంచేస్తే ఎలా?
సృష్టిలో చలనం ఉన్నది
ఏదీ ఆగిపోకూడదు.
పారే నది.., వీచే గాలి..., ఊగే
చెట్టు..., ఉదయించే సూర్యుడు....
అనుకున్నది సాధించాలని
నీలో కసికసిగా ప్రవహిస్తుందే
ఆ నెత్తురుతో సహా....,,
ఏదీ ఏది ఆగిపోడానికి వీల్లేదు..,
లే... బయలుదేరు...
నిన్ను కదలనివ్వకుండా చేసిన
ఆ మానసిక బాధల
సంకెళ్ళను తెంచేసుకో... ,
పడ్డ చోటు నుండే పరుగు
మొదలుపెట్టు...

నువ్వు పడుకునే పరుపు...
నిన్ను చీదరించుకోకముందే
బద్ధకాన్ని వదిలేయ్...,
నీ అద్దం....
నిన్ను ప్రశ్నించకముందే
సమాధానం వెతుక్కో... ,
నీ నీడ నిన్ను
వదిలేయకముందే
వెలుగులోకి వచ్చేయ్..,
మళ్ళీ చెప్తున్నా...

కన్నీళ్ళు కారిస్తే కాదు...,
చెమట చుక్కని చిందిస్తేనే
చరిత్రను రాయగలవని
తెలుసుకో..
చదివితే ఇవి పదాలు మాత్రమే,
ఆచరిస్తే... అస్త్రాలు.

- మహాకవి శ్రీశ్రీ



విశాఖి.. ఓ విశాఖా..!

విశాఖ.. ఓ విశాఖా..
ఎవరన్నారు
నువ్వు అభివృద్ధి చెందలేదని
ఒకప్పుడు
ఉమ్మడి రాష్ట్ర ఆర్థిక రాజధానివి
పారిశ్రామిక రాజధానివి
సిటీ ఆఫ్ డెస్టినీవి
సుందర నగరానివి
ఇటీవలయ్యావు పరిపాలనా రాజధానివి,
అయితే ఇవన్నీ ఒకెత్తు
పాలకుల పుణ్యమా అని
తాజాగా అయ్యావు డ్రగ్స్ రాజధానిగా
ఇది చాలదా "అభివృద్ధికి"
ఎన్నో మెట్లు పైకెక్కావ్
ఏ సిటీకీ దక్కని పేరు నీకు నీకే దక్కింది
ఇక నీకేం లోటు !
నీ 'అభివృద్ధి'కేం ఢోకా లేదు
వేల కోట్ల రూపాయల
మత్తు పదార్థాలు ఇస్తున్నారుగా
ఈ ఒక్క షిప్ చాలా
ఇంకా కావాలా?
మొహమాట పడకుండా అడుగు
ఇంకెందుకు నీకు
రైల్వే జోన్, మెట్రో రైల్
రైల్వే డివిజన్ , పోలవరం ప్రాజెక్టు
అవేమీ అడక్కు
విశాఖ స్టీల్ పోతే పోనీ
నీకండగా మోదీ సాబ్ ఉండగా
నీకేల చింత !
ఇప్పుడు బాబు, పవన్ కూడా తోడయ్యారుగా
ఇక నీకు తిరుగేమి?
వచ్చేస్తున్నాయి రాబందులు
నచ్చకపోతే ఇప్పుడే తేల్చుకో
ఇదే సరైన సమయం.

– ఎ.అజశర్మ